# గానకళ
సంగీత మాసపత్రిక

**#30-1-29, రంగయ్యనాయుడు వీధి, కాకినాడ - 533 001, సెల్: 9441488721**



సహాయ సంపాదకులు

**శ్రీ వాసా గోపీనాథరావు**

విశ్రాంత ప్రిన్సిపాల్, సంగీత నృత్యకళాశాల, హైదరాబాద్

**శ్రీ కె.వి.బ్రహ్మానందం,**

విజయవాడ, విశ్రాంతాచార్యులు, ప్రభుత్వ సంగీత నృత్యకళాశాల

**శ్రీ మండలీక సీతారాఘవరావు**, చెన్నై

**శ్రీ జయంతి సత్యనారాయణ శాస్త్రి**, కాకినాడ

అసోసియేట్ ఎడిటర్స్

**శ్రీ ధర్మాల రామమూర్తి**

(హైదరాబాద్)

**డా॥ బి.యస్.వి.ప్రసాద్,**

అసిస్టెంట్ ప్రొఫెసర్ ఇన్ మృదంగం

కాశీవిశ్వవిద్యాలయం, వారణాసి.



**సంపుటి – 57** **మార్చి – 2020** **సంచిక – 10**



**సంపాదకవర్గం :**

శ్రీ ఆకెళ్ల మల్లికార్జునశర్మ
శ్రీ మల్లాది సూరిబాబు
శ్రీ పి.వి.ఎస్. శేషయ్యశాస్త్రి
శ్రీ నేమాని సోమయాజులు
శ్రీ తాతపూడి వెంకట సుబ్బరాయ శాస్త్రి
డా॥ శ్రీమతి ద్వారం వి.జె.లక్ష్మి
డా॥ వైజర్సు బాలసుబ్రహ్మణ్యం
డా॥ ఎమ్. పురుషోత్తమాచార్య
శ్రీ కె.ఎస్.ఆర్. బాలకృష్ణ శాస్త్రి
శ్రీ జొన్నలగడ్డ సూర్య ఈశ్వర ప్రసాద్
శ్రీ విష్ణుభట్ల శ్రీరామ చంద్రమూర్తి
విజయనగరం కుమారి డి.వర్ధని
శ్రీమతి మల్లాప్రగడ జోగులాంబ
డా॥ ఆర్. మాధురి దేవి
శ్రీమతి బురిడి అనూరాధ పరుశురాం
శ్రీ ఎమ్.వి.సింహాచల శాస్త్రి భాగవతార్
శ్రీ ఇ.వి.కృష్ణమాచార్యులు

**సారధ్య సంఘం :**

శ్రీ ఎం.ఎస్.శ్రీనివాస్
శ్రీ ఎన్.వి. రమణ
శ్రీ బి. మారుతీ రఘురామ్
శ్రీ ఎమ్.అచ్యుత రామయ్య
డా॥ శ్రీమతి టి. సూర్యకాంతం
శ్రీమతి నూలి వెంకట లక్ష్మిదేవి, M.A.,M.A.,M.A.
శ్రీమతి వై. రమాప్రభ, ,M.A., (Music)
శ్రీమతి ఎస్. సుబ్బలక్ష్మి, M.A.,M.A.,M.A. (Music)
శ్రీమతి పి.రమాదేవి, హనుమకొండ
శ్రీమతి ప్రభల రాజేశ్వరి
శ్రీమతి ఎ. భారతీదేవి, గుంటూరు
శ్రీమతి ఎమ్.వై.శేషురాణి, గుంటూరు
కుమారి మండపాక నాగలక్ష్మి


పేజిలలో **ఈ సంచికలో...**


2. ఉత్తమ వాగ్గేయకారులు... ఉగ్రూతలూపిన కీర్తనలు –శ్రీ మల్లాది సూరిబాబు
5. తంజావూరు సంగీతంలో – భాగవత మేళములు – వేమూరి రామలక్ష్మి
10. మరపురాని విద్వాంసుడు అంపోలు – శ్రీ మోదుమూడి సుధాకర్
12. మోహన రాగం – ఒక పరిశీలన – శ్రీమతి మల్లాప్రగడ అనసూయదేవి
19. హిందూస్థానీ సంగీతంలో కొన్ని తంత్రీ వాద్యములు – ప్రొ॥ శ్రీమతి ద్వారం లక్ష్మి
20. సంగీత సభల కార్యకలాపములు – 'విహారి'


## ముఖచిత్రం

1. హైదరాబాదు సుందరయ్య విజ్ఞానకేంద్రంలో మార్చి 14న డా॥మహాభాష్యం చిత్తరంజన్ గారిచే రచింపబడ్డ 'శ్రీ స్కందరత్నావళి' పుస్తక ఆవిష్కరణ సందర్భంగా వారిని సత్కరిస్తున్న రామకృష్ణ మఠ స్వామిజీ.
2. గుంటూరు శ్రీ గాయత్రీ మహిళా సంగీత సన్మండలిలో త్యాగరాజ ఆరాధన.
3. శ్రీ చంద్రశేఖరేంద్ర సంగీత ఎడ్యుకేషనల్ సొసైటీ హైదరాబాదులో త్యాగరాజ ఆరాధన.
4. హైదరాబాదు త్యాగరాజ ఆరాధన సంగీత మహోత్సవాలలో త్యాగరాజారాధన.
5. హైదరాబాదు త్యాగరాజ ఆరాధన సంగీత మహోత్సవాల సందర్భంలో నాదసుధార్ణవ అన్నవరపు రామస్వామి దంపతులను సన్మానిస్తున్న దృశ్యం.

Email : ganakalamagazine@yahoo.co.in కు కళాకారులు, సంస్థలు వార్తలు, ఫోటోలు పంపవచ్చు.



# ఉత్తమ వాగ్గేయకారులు.. ఉఱ్రూతలూపిన కీర్తనలు

మల్లాది సూరిబాబు సెల్ : 9052765490

వినీలాకాశంలో స్వేచ్ఛగా ఎగిరే పక్షుల సమూహాన్ని ఒక్కోసారి తేరిపార తదేక దృష్టితో చూస్తే, ఆ పక్షికున్న స్వేచ్ఛ నిజంగా మనిషికి లేదనిపిస్తుంది.

మనసుకు ఎక్కడ వాలాలనిపించాలో అక్కడ హాయిగా ఎంతసేపైనా కోయిల కూర్చోగలదు. పాడుకోగలదు. ఆకలేస్తే నాలుగు గింజలెక్కడో ఏరేసుకుంటుంది. మళ్ళీ తిరుగుతుంది. ఎగురుతూనే ఉంటుంది. స్వేచ్ఛగా పాడే గానం అలా వుండాలి. సకల చరాచర సృష్టికి కారణమైన పరమేశ్వరుడి లీలా విశేషాలను పొగుడుతూ మైమరచి పాడేదే పాట. గానం పుట్టిందే దీని కోసం.

ఈ విశాల విశ్వంలోని సోయగాలను తిలకించి పులకించగలవాడు ఒక్క మనిషే! ఏ ప్రాణికైనా భూమి మీద తిరిగే విహంగంలో విహరించే ఏ పక్షైనా పొగడగలుగుతుందా? ఆనందించినట్లు తెలుస్తుందా? ఒక సూర్యోదయమున్నట్లు మరో సూర్యోదయం ఉండదు. ఒక మొక్క వున్నట్లు మరోటి వుండదు. ఒక చెట్టున్నట్టు మరో వృక్షం కనపడదు. ఒక పక్షి వున్నట్లు కూసినట్లు, మరో పక్షి కూయదు.

ఒక గాయకుడు పాడినట్లు మరో గాయకుడు పాడడు.

పక్షి కాళ్ళకు దారం కట్టి మనకు కావలసిన చోట తిరిగే ఏర్పాటు చేయాలనిపిస్తే ఎలా ఉంటుంది? ఓ చిలుకను పంజరంలో పెట్టి చూడండి. దానికది పెద్ద శిక్ష. గుడ్డు దశ, లార్వా, ప్యూపా దశలు దాటితేనే గాని, సీతాకోక చిలుక సప్తవర్ణాలతో దర్శనమివ్వదు.

పాపం 'పసిగుడ్డు' కదా జాలిపడి అన్ని దశలూ దాటకుండా దాని కాళ్ళకు దారం కట్టేసి ఎగరమంటే దానివల్ల అయ్యేపనేనా?

కడుపుతో ఉన్న తల్లి కనక మానుతుందా? లోకంలో ప్రతిదానికి ఒక ప్రణాళికను దైవం సిద్ధం చేసే ఉంచాడు. ఆయన అనుకున్న ప్రకారమే అన్నీ జరుగుతాయి. మనల్ని సలహా అడిగే అవసరం ఆయనకెప్పుడూ ఉండదు.

అందుకే భగవంతుడికే ఆత్మసమర్పణ చేసుకోగలం.

మరెవ్వరికీ ఆ అర్హత ఉండదు. నటుడు గానో, నాయకుడిగానో, గాయకుడిగానో, శిల్పిగానో తయారవ్వాలన్నా నిర్ణయం ఆయనదే. మనం అనుకున్నా వీలు పడదు.

గురువును చూపించేదీ ఆయనే – సద్గురువుతో



**ఎడమ నుండి కుడికి : సర్వశ్రీ ఉమయాల్పురం నారాయణ స్వామి అయ్యర్ (ఘటం), పూచి శ్రీనివాస అయ్యంగార్, పట్నం సుబ్రహ్మణ్య అయ్యర్, రాజా ఆఫ్ రామ్నాడ్, మహావైద్యనాథ అయ్యర్, తంజావూర్ నారాయణ స్వామి అప్ప, వాలాజి రాధాకృష్ణ అయ్యర్ (వైలన్)**

సంబంధాన్ని పటిష్టం చేసి పైకి లాగి కీర్తి లభించేలా చేసేది పైవాడే. ఆయన సంకల్పించాలి.

మనం చేయగలిగింది మనం చేసేస్తే మిగిలినది భగవంతుడు పూర్తి చేస్తాడనటానికి ఉదాహరణలు కోకొల్లలు. ఏ విద్య లొంగాలన్నా ఉబలాటం, ఉత్సాహం ఒక్కటే సరిపోదు. అర్హతలున్నాయో లేదో ఎవరికి వారు తెలుసుకోవాలి. 'మాయ' బాగా కప్పేస్తే మాత్రం తెలియదు. అంతా తెలుసుననుకోవటమే పెద్ద మాయ.

నిర్మొహమాటంగా అటు గురువైనా చెప్పాలి. శిష్యుడైనా అడగాలి. సద్గురువు వాడు మాయ మాటలు చెప్పడు. చెప్పకూడదు. పట్టుదలతో నేర్చుకోవాలన్న నిజాయితీ శిష్యుడికి విధిగా వుండాలి. గురువును నమ్మిన శిష్యుడిలో దోషాలు సవరించుకొనే నిజాయితీ ఉండాలి. అందుకే గురువును చిల్లగింజ, పరుసవేది భ్రమరాలతో పోల్చాడు త్యాగరాజు. దేవాలయాల్లో అర్చకుడు శటారికి తలవంచి నమస్కరించినట్లుగా శిష్యుడుంటే ఏ విద్య అయినా లొంగి తీరుతుంది.

కొంత తెలియటం, మిగతాదంతా మెరుగులు దిద్దటం సంగీతంలో వుండదు. వీరివల్ల లోకానికి మేలు జరగాలనే ప్రణాళిక దైవానికి ముందు ఏర్పడితే, సద్గురువులు, మహా పురుషులు పుట్టారు. భగవాన్ రమణ మహర్షి చేత మాట్లాడించి మౌన వ్రతం మానిపించిన తపశ్శాలి 'కావ్యకంఠ గణపతి ముని'.

'నాయనా' అని ఆప్యాయంగా భగవాన్ చేత పిలిపించుకున్న వాడాయన. ఒక్కసారి చూడగానే యోగ్యతా లక్షణాలను గుర్తించగలిగిన గురువులుంటారు.

నిజాయితీ గల సద్గురువులైతే అయోగ్యులైన శిష్యుల్ని సాధ్యమైనంత దూరంలోనే ఉంచుతారు. మాయ గురువులు పుట్టి ముంచుతారు.

పుణ్యభూమిగా పిలువబడే మన దేశం ఆధ్యాత్మికంగా ఉన్నత స్థితిలో ఉండటానికి ప్రధాన కారణం సచ్ఛీలురైన సద్గురువులు, వారికి తగ్గ శిష్యులే.

శుద్ధమైన సంగీత సంప్రదాయం విశ్వవ్యాప్తమవటానికి ఈ పటిష్టమైన గురుశిష్య సంబంధ బాంధవ్యాలే కారణం. ఏ మాటకా మాటే. కవిత్వమైనా, సంగీతమైనా కడవల కొద్దీ తాగేసేది కాదు. నిలకడగా, నిశ్చలంగా నిర్మలమైన మనస్సుతో వొంటపట్టించుకోవలసినదే.

త్యాగరాజు శిష్య వర్గంలో ఆకుమళ్ళ వెంకట సుబ్బయ్యర్ చాలామంది శిష్యుల్ని తయారుచేశాడు. ఆ రోజుల్లో మహావైద్యనాథ అయ్యర్‌తో సమానమైన స్థాయి కలిగినవాడు పట్నం సుబ్రహ్మణ్య అయ్యర్. రామ్నాడ్ శ్రీనివాస అయ్యంగార్ పట్నం శిష్యుడే. ఇద్దరూ ఇద్దరే.

త్యాగరాజు కీర్తనలు ఎలా ఉండేవో తెలియాలంటే ఆ రోజుల్లో ఆధారం పట్నం సుబ్రహ్మణ్య అయ్యర్ పాటే ప్రామాణికం అనుకునేవారుట. మనకు స్వతంత్రం రాని రోజుల్లో ప్రభువుల సంస్థానాల్లో వుండే వాద్యబృందాల పాశ్చాత్య సంగీత వరుసల ప్రభావం ఈ విద్వాంసులపై బాగా వుండేదనటానికి గుర్తుగా కొన్ని కీర్తనలున్నాయి. వాటిలో ముఖ్యమైనది ఈ కీర్తన.

**"రఘువంశ సుధాంబుధి చంద్ర శ్రీ/రామరాజ రాజేశ్వర॥**
**అఘ మేఘ మారుత శ్రీకర/అసురేంద్ర మృగేంద్ర వర జగన్నాథ॥**
**జమదగ్నిజ గర్వ ఖండన/ జయ రుద్రాది విస్మిత భండన**
**కమలాప్తాన్వయ మండన/అగణితాద్భుత శౌర్య శ్రీవేంకటేశ్వర॥**
**2.భృగునందన కవి భంజన/ బృందారక బృందహిత**
**నిగమాంతవ, సుబుధావన/నీరజాక్ష శ్రీవేంకటేశ్వర**

– సంగీత ప్రియులు ఈ కీర్తన వినే వుంటారు. పాశ్చాత్య సంగీత బాణీని పోలి వుండే కీర్తన 'పట్నం'దే.

త్యాగరాజాది మహనీయులు తర్వాత మూర్తిత్రయం వారి అడుగుజాడల్లో నడిచిన చాలామంది వాగ్గేయకారులు తెలుగు భాషలో పాండిత్యం సంపాదించి తెలుగులోనే కీర్తనలు రాశారు.

వీరిలో అగ్రగణ్యుడు పట్నం సుబ్రహ్మణ్యం. ఆ రోజుల్లో పెళ్ళిళ్ళు, ఇతర శుభకార్యాలలో పాశ్చాత్య బృందం వినిపించేవన్నీ మూర్తిత్రయం వారి కీర్తనలే.

రెండు క్లారినెట్‌లు, ట్రంపెట్‌లు ఇతర పాశ్చాత్య లయ వాద్యాలతో, ఈ కీర్తనలు వినటానికి ఎంతో పసందుగా వుండేవి. నిజానికి రహదారి సౌకర్యం, విద్యుత్ సౌకర్యం, మైకులు కూడా లేని ఆ రోజుల్లో పెట్రోమాక్సుల వెలుతురులో ఎంతో శోభాయమానంగా జరిగే ఊరేగింపుల్లో కనిపించే వాద్య బృంద సంగీతం కోసం తండోపతండాలుగా జనం పోగై వెళ్ళి వినేవారుట. మరోవైపు 'సువ్వా, నేనా' అనేలా కొమ్ములు తిరిగిన నాదస్వర మేళం ఒకరితో మరొకరు పోటీ పడుతూ కీర్తనలు వినిపిస్తుంటే, రాత్రి తెల్లవార్లూ జనం విని, ఇళ్ళకు వెళ్ళేవారు. 'మన కంటే దక్షిణాదిలో సంగీతం బాగా వింటారండీ. మనకా సీను లేదు' అని చిరునవ్వులు

ఒలకబోస్తూ గర్వంగా చెప్తూంటారు. – మన తెలుగు కీర్తనలు, తెలుగు భాష తెలియకపోయినా వాళ్ళు వింటున్నారని తెలిసినా, ఏ ప్రతిస్పందన లేని స్వభావం మనది.

సందర్భం వచ్చిందని మనవి చేస్తాను. తమిళనాడులో ఒకప్పుడు 'తమిళ ఇసై' (Tamil Isai moment) ఉద్యమం బయలు దేరింది. 'భారతరత్నం' శ్రీమతి ఎమ్.ఎస్.సుబ్బలక్ష్మి, ఆమె భర్త సదాశివం, అప్పట్లో బాగా జన బాహుళ్యంలో ప్రసిద్ధమైన పత్రికలు, కల్కి కృష్ణమూర్తి రాసే వ్యాసాలు, తమిళ కీర్తనలు, సాహిత్యం బాగా ప్రచారం కావాలనీ, తెలుగులో వున్న త్యాగరాజ కీర్తనల ప్రచారం జోరు తగ్గాలని కూడా వాంఛించారు. అలాగే జరిగింది. మహావిద్వాంసులు చాలామంది, ఈ ఉద్యమాన్ని సమర్థించారు కూడా. అందులో ఎం.ఎస్.సుబ్బులక్ష్మి కూడా ఉంది. సంగీత కచేరీలలో తమిళ కీర్తనలే పాడాలి – అనేది వారి నినాదం.

ఉద్యమం ఊపందుకుంది. పాపనాశం శివన్, ఊత్తుక్కాడు సుబ్బయ్యర్, గోపాలకృష్ణ భారతి, వగైరా వగైరా తమిళ రచనలన్నీ వినిపించటం మొదలైంది. ఆ కారణంగా 4 ఏళ్ళ పాటు మద్రాసు మ్యూజిక్ ఎకాడమీ సుబ్బులక్ష్మిని పిలవలేదు కూడా. ఆమె కూడా తమిళ కీర్తనలే కచేరీల్లో పాడేది మరి. ఇంత జరిగినా, ఉద్యమాలు చేసినా శరభోజి (2) అనే మహారాష్ట్ర ప్రభువు ఏలుబడిలో వుంటూ, రాజాశ్రయం కోరకుండా, చుట్టూ తమిళం, మరాఠా భాషలు మాట్లాడే ప్రజల మధ్యలో వుండి 'తెలుగు మాతృభాష' వదలకుండా వేలాది కీర్తనలు రాసి 'నిధి చాల సుఖమా రాముని సన్నిధి సేవ సుఖమా' అని నిర్భయంగా 'దేహి' యనకుండా బతికి, హాయిగా రామాంకితంగా పాడుకున్న త్యాగరాజ కీర్తనల మీద పిచ్చి అభిమానం అక్కడి తమిళ సోదరులకు ఒక్క వీసమెత్తెయినా ఈ రోజుకీ తగ్గలేదు తగ్గదు కూడా.

భాషాభివృద్ధి అంటే తెలుగులో మాట్లాడటం, తెలుగులోనే పోట్లాడుకోవటం, వీధుల్లో కనిపించే బోర్డులన్నీ తెలుగులోనే రాయటం ఒకటేనా? కాదు. ప్రపంచంలో ఏ 10 మంది పెద్ద పెద్ద కవులనైనా తీసుకోండి – వాళ్ళ ప్రక్క నిలబడగల తెలుగు కవులున్నారు. మన సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే మన కళలు సంగీతం, మన సాహిత్యం, నృత్యం మరుగున పడిపోకుండా జాగ్రత్త పడటం. నన్నయ తిక్కన, ఎర్రాప్రగడ వంటి ప్రాచీన కవులు, పోతన భాగవత పద్యాలు, రామాయణ శ్లోకాలు, ఇలా మన తెలుగు ప్రాచీన కవులు, వారి రచనలూ బీరువాల్లోనే మగ్గిపోకుండా, మన ఎదురుగా మన చెవికి వినిపించేల చేయటం, అవసరం కాదా? మన పూర్వీకులు మనకందించిన జానపద కళారూపాలు, మరుగున పడిపోకుండా కాపాడుకోవటం కూడా మన భాషా సంస్కృతుల అభివృద్ధిలో ఒక భాగమే కదా?

మనిషికి మాయ కబుర్లు తలకెక్కినంత సులువుగా మంచి మాటలు వినాలనిపించవు.

ఉన్నది ఉన్నట్లు మాట్లాడే వారిని ఊళ్ళో నుంచి తరిమేయాలనిపిస్తుంది. కాని నిజాన్ని దాయటం అనుకున్నంత తేలిక మాత్రం కాదు. భారత, భాగవత రామాయణాది మహాకావ్యాలే ఇంతకాలం మనల్ని నడిపిస్తూ వచ్చాయన్న సంగతి మనకు తెలిసినట్లుగా, మన భావితరాలకు తెలియద్దా?

మనం అలవాటు చేసుకున్నదే మన సంప్రదాయమైంది. అందుకే ఎన్నేళ్ళైనా ఈ నాటికీ రామాయణ భారత భాగవతాది పురాణాలు ప్రవచనాలుగా వినిపిస్తోంటే తండోపతండాలుగా జనం కూర్చుని వింటున్నారు. త్యాగరాజ, భద్రాచల రామదాసు కీర్తనలు, నారాయణ తీర్థుల వారి తరంగాలు, ఉపన్యాసాలతో జోడిస్తే ఆసక్తిగా వింటున్నారు. ఆ కీర్తనలలోని పరమార్థాన్ని అర్థం చేసుకోగలుగుతున్నారు. ఈ వాతావరణం ఇంకా పెరగాలి.

పవిత్రమైన కీర్తనలన్నీ అయస్కాంతాల్లాంటివి. అయస్కాంతం ఇనుప ముక్కను ఏం చేస్తుంది? మరో అయస్కాంతంగా చేసి తీరుతుంది. అలాగే ఈ పవిత్ర భూమ్మీద పుట్టిన యోగులు, ఋషులు వాగ్గేయకారుల రచనలు కూడా ఆ ప్రభావాన్ని కలిగే ఉంటాయి.


**మనవి**

**గానకళ చందా ముగిసిన వెంటనే పునరుద్ధరణ చేసి సహకరించగలరు. ఎమ్.ఓ ద్వారా చందా చెల్లించవచ్చును. సంవత్సర చందా రూ.500/- దయచేసి చెక్కులు పంపవద్దు.**

**ప్రస్తుత బ్యాంకు వివరాలు**

Name : **M.VENKATA RAO**

**S.B.అకౌంటు నం : 018310011005838**

**ఆంధ్రాబ్యాంక్, సినిమారోడ్ బ్రాంచ్, కాకినాడ - 1.**

**IFSC Code : ANDB0000183.**

# తంజావూరు సంగీతంలో - భాగవత మేళముల వారి సంగీతం

వేమూరి రామలక్ష్మి, సెల్ : 9701486050

**మేలత్తూరు :-** భాగవత మేళముల వారికి చెందినది గనుక మేల + వూరు= తెలుగు వ్యవహారికంలో మేలటూరు – మేళటూరుగా, తమిళభాషలో మేలత్తూరు – మేలత్తూరుగా మారినది. యిచ్చట స్థిరపడిన అనేక కుటుంబముల వారి యింటి పేర్లు కాలక్రమంలో మారిపోయి వారికి "మేలటూరు" యింటి పేరుగా స్థిరపడిపోయినది. యిటువంటి ఆంధ్ర బ్రాహ్మణ భాగవత మేళముల వారిలో వాగ్గేయకారులుగా, యక్షగాన రచనలు చేయుట – ప్రదర్శించుటలో ప్రసిద్దులైనవారు భరతం కాశీనాథయ్య, భరతం నారాయణయ్య, వీరభద్రయ్య, వేంకట రామశాస్త్రి, వీరందరును తెలుగు బ్రాహ్మణులు. వీరందరును మేలత్తూరులో ఒకే భాగవత కుటుంబమునకు చెందిన వారైన యెడల – వీరందరునూ వెలనాటివారే కావచ్చునని పరిశోధకుల అభిప్రాయము.

**మేలత్తూరు కాశీనాథయ్య :** యితని రచనలలో శహజి, శరభోజి, తులజాజి, ప్రతాప సింహుల పేర్లు కనబడుచుండుటను బట్టి – యితడు 1711 – 1752 మధ్య కాలములో జీవించియుండునట్లు తెలుస్తోంది. మేలత్తూరు వాగ్గేయకారులలో మొదటి వాడు, త్యాగరాజు సమకాలికుడైననూ – అతనికంటె – వీరభద్రయ్య కంటె కూడా వయోధికుడు. యితడు భరతశాస్త్ర ప్రవీణుడు కూడా అగుట చేత " భరతం కాశీనాథయ్య" గా కూడా వ్యవహరించుట కలదు. ఈయన "వాంశికుడని।। (వంశము) యింటిపేరు వేద (?) వారనియు పరిశోధకులు Dr. V రాఘవన్ గారు చెప్పుచున్నారు. 'వేదాంతం' వారు కొందరు మేలత్తూరులో వున్నట్లుగా తమ పెద్దలు చెప్పుచుండెడి వారని శ్రీ వేదాంతం రామలింగశాస్త్రిగారు చెప్పినారు. దీనిని బట్టియు, కూచిపూడి వెలనాటి భాగవత మేళ సంప్రదాయమునకు మేలత్తూరి భాగవతమేల సంప్రదాయములో కొంత సారూప్యత – దగ్గరతనము కనబడుచుండుట చేతను – యిచ్చటి నుండి వలసలుగా వచ్చిన – పూర్వీకులేయని భావించుట కవకాశములున్నవి, నేటికిని కూచిపూడి "వేదాంతం" వారి వంశంలో కవిత్వము – రచనా వ్యాసంగము, రచనలను తామే వ్రాసికొని అభినయించు "కళ" కనబడుచున్నది.

ఉత్తర హిందూ దేశమందలి 'కవిత్త' అను 'కవిత్వగీతము" నుండి దక్షిణ హిందూ దేశ సంప్రదాయములోనికి వచ్చిన నృత్యగీతము "శబ్దము" గా చెప్పబడుచున్నది. (రిఫరెన్సు) : తె.వి.స/ వాల్యూము. 3)జతులు కూర్చబడిన యీగీతము నాట్య, అభినయముల కనుకూలముగా వుంటుంది. దీనినే నేడు "శబ్దము"గా వ్యవహరిస్తున్నారు. కాశీనాథయ్య అనేక శబ్దములు రచించేరు. ఒక దాని యందు పోషకుడు "నరసింహప్ప" పేరు కనబడుచున్నది. కొన్ని శబ్దములు రక్తి శబ్దములుగా పేర్కొనబడినవి. అందులో ఒకటి రామాయణము. గజేంద్రమోక్షము శబ్దములో కొంతభాగమునకు "మండూక శబ్దమని " పేరు. యిందులో కప్పల బెక బెకారవములు ధ్వన్యనుకరణగా చేసి – అభినయించుట కలదు. కూచిపూడి వారి నాట్యప్రదర్శనలలో యీ "మండూక శబ్దము" ప్రదర్శించుట కలదు. అందులో కొంతభాగము : --------"తన్నంతరి త్రాగ ఝెంతరి/ పొన్న మల్లెలు, పొగడ పూవులు । సన్నజాజులు సంపంగి । పూలవాసన చాల కలిగిన వనము లోపల తనరుచుండెడి । తాకు తగ్గణ ఝెకు కమల తటాకమున మండూక శబ్దము । తగణ ణగ ణగణ – ణగ – యని బాగుగా యీలాగు ఘన – మం । దూకములు ఘోషింపగా – ఫ్రర ఘిర్రట, ఘిర్రటక్కుకు ధేకు ధింకుకు డికుజ కుకుందరి తక్కింణం కిణ ఉగ్రశాపములతో గజేంద్రుడు --- భగ్నమై బలుమకరిచేతను " ----.

**రామ శబ్దము :-**

తాకు తక రేకు తక ఝెకినా – సారెసారెకు కాశినాధుదు సన్నుతించె
నీరజాక్షా వినవయా, వీరతపములు మిగులజేసిన
ఘోర రావణ, కుంభకర్ణాదుల జయించిన రామవరా
కీర్తియనియెడి తీగెలు మేరువయ్యె । చెట్టు పై యిట్టట్టు కదలక చుట్టుకొన్నది తీగెవిడిచి । తాకిణం తరిత ఝెకు ఝుంతరి – మేఘ మండలమనే పందరిమీద తారాగణము తెల్లని పువ్వులాయెర, విదియ చంద్రుడు । పిందె ఆయెను, పిందికాయై, నాటి నాటికి పండు పండిన। పండురీతిని నిండుపున్నమ వెన్నెలాయర మాన్యధీరా---

రవికులాంబుధి సోమ దశరథరామ చంద్రా భళిరమేలు శాబాసు సలామురే। కాశీనాథయ్య రచనలలోని సాహిత్యం – చిన్న చిన్న తేట తెనుగు పదములతో – లాలిత్యంగా ద్రాక్షాపాకంగా వుంటుంది.

సంగీత రత్నాకరము మొదలైన లక్షణగ్రంధములలో వివరించబడిన ప్రాచీన ప్రబంధము కైవాడ - కైవారముగా - శబ్ధములు - సలాములు - పరాకులుగా రచనలు పరిణామం చెందేయి. అలరింపులు, స్వరజతులు కూడా నాట్యమున కుపయుక్తమైన రచనలే!!!

**కాశీనాధయ్య రచనలలోని అంకితములు :-** కంచివరదరాజస్వామి, నరసింహస్వామి, శేషాచలవేంకటరమణుడు, గోపాలస్వామి, వినాయకుడు, గోపాలకృష్ణస్వామి, ప్రతాపసింహ మహరాజు, శ్రీరాముడు, వరదకస్తూరి రంగడు.

**కాశీనాధయ్య వాడిన తాళములు :-** ద్విరాజశేఖర తాళం, శశాంకతాళం, మదర కుంజర తాళం, ఝంప, అట, త్రిపుట, ఆది తాళములు. చేరువూనం, అలరిప్పు, త్రికాలం, తీరుమానములు రచించేడు. గోపాలకృష్ణాంకిత పంచరత్నాలు, శబ్ధములు ప్రసిద్ధికెక్కినవి.

**మేలత్తూరు వీరభద్రయ్య :-** యితడు త్రైలింగ బ్రాహ్మణునిగా సుబ్బరామ దీక్షితులు వ్రాసేరు. ప్రాచీనాంధ్ర దేశము యొక్క విస్తీర్ణము, ఎల్లలు తెలిసికొనుటకు నేడు అవకాశము లేదు. కాకతీయ ప్రతాపరుద్రుని ఆస్థాన విద్వాంసుడైన విద్యానాధకవి **"యేషాం కాకతి రాజకీర్తి విభవైః కైలాస శైలః కృతః --- శ్రీ శైల కాళేశ్వర ద్రాక్షారామ నివాసినః॥** ప్రతాపరుద్రుడు పాలించిన దేశమందలి యీ లింగముల వల్లనే "త్రిలింగదేశమని" పేరు వచ్చినదని చమత్కరించె-వీరభద్రయ్య తెలుగు భాషలయందు మంచి ప్రజ్ఞగలవాడు.

**వదుగరులు - ఉత్తరదేశము :**

తమిళ దేశ ప్రాంతీయులు - తమకు ఉత్తరముగా నున్న దేశమునుండి (ఆంధ్ర) తంజావూరు ప్రాంతములకు వలసలుగా వచ్చిన వారిని "ఉత్తర దేశీయు"లనియు,"వడగరుల"నియు పిలిచెడివారు. తమిళమందు 'వడగరు' అనగా ఉత్తరమని అర్థము. శ్యామశాస్త్రి పూర్వీకులను 'వడుగరు' అనియే వ్యవహరించేరు. అటులనే వీరభద్రయ్యను కూడా "ఉత్తరదేశీయు"డనియే సుబ్బరామ దీక్షితులు వారు 'సంగీత సంప్రదాయ ప్రదర్శినిలో పేర్కొన్నారు. 1560 లో జిరిగిన రక్కసితంగడి/తళ్ళికోట యుద్ధానంతరము తంజావూరుకు వలసలు వెళ్ళినవారి వలె భాగవత కుటుంబములలో వాని వలె గాక - ప్రతాపసింహమహరాజుచే సగౌరవముగా తంజావూరు ఆస్థానమునకు ఆహ్వానించబడిన వీరభద్రయ్య తెలుగువాడు. యితని సంగీత పాండిత్యమును గురించి ప్రచారములో గల కథ :- ప్రతాపసింహ మహరాజు యొక్క సంగీతాభిమానము - ఔదార్య గుణములను గురించి వినిన వీరభద్రయ్య - "వెణ్ణేటి గట్టు"నకు ఉత్తర దేశమునుండి వచ్చి - రాజదర్శనము కొరకై చాలా రోజులు నిరీక్షించేడుట. ప్రతాపసింహుడు కూడా వీరభద్రయ్య గారి సంగీత పాండిత్యం గురించి జనులవల్ల తెలిసికొనిన వాడై - ఒక రోజు అతడు తన నివాసమందు గానముచేయుచుండగా విని, పరవశించి, వీరభద్రయ్యకు బహుమానము నిచ్చి, తంజావూరుకు ఆహ్వానించెను.

**వెణ్ణానది - కృష్ణానదికి - వేణి/వెణ్ణా వుపనది.**

తంజావూరునందు 'వెణ్ణా' గలదనియు చెప్పుటగలదు.

వీరభద్రయ్య ఉత్తర దేశములనుండి వచ్చినట్లు చెప్పుట చేతను - వీరభద్రయ్య కృష్ణాతీరమందలి భాగవత కుటుంబములవాడే అయి వుండును. ప్రాచీన ఆంధ్ర భూగోళమునందు వెణ్ణా-వేణి ఒకటే అయినందునను - పూర్వకాలంలో రహదారి మార్గములు సరిగా లేనందున - నదీ ప్రవాహ మార్గము వెంబడి ప్రయాణములు చేయుట కలదు. కృష్ణా + వేణి - సంగమస్థానము ఆ కాలమునకు చెందిన తమిళదేశమందే గలదు. (తంజావూరు జిల్లాలో "వెణ్ణా"నది ఒకటి వున్నదట.)

తంజావూరు మహారాష్ట్ర పాలకులు భోసల వంశీయులు. వారి కులదైవము "ప్రతాపరాముడు". వీరభద్రయ్య "ప్రతాపరామ" ముద్రాంకితంగా రచనలు చేసేడు. వీరభద్రయ్య భైరవిరాగంలో - 'పతితపావన', కాపీరాగంలో 'సేవింపరమ్మా' అను కీర్తనలు రచించేడు. యివి స్వరసహితంగా వున్నవి. ఆహిరి, బిబాస్ రాగాలలో కూడా కీర్తనలు రచించేడు. యివిగాక దరువులు, పదములు, తిల్లానాలు, స్వరజతులు, విచిత్ర గేయకల్పన రచనలు చేసేడు. మోహన, ఉసేని రాగాలలో స్వరజతులలో 'అచ్యుతాబ్ది వరదుడు' అంకితం కనబడుచున్నది. వీరభద్రయ్య రచనా సంగీతం దక్షిణదేశపు గాన మార్గము పరిష్కారమై ప్రకాశించుచున్నదని సుబ్బరామ దీక్షితుల వారు వ్రాసిన దానిని బట్టి - త్యాగరాజుముందరి వాడైన వీరభద్రయ్య ప్రాధాన్యత తెలుస్తోంది. యితడు త్యాగరాజునకు సమకాలికుడైనా - అతనికంటే పెద్దవాడు. వీరభద్రయ్య గారి వద్ద రామస్వామి దీక్షితులు (ముద్దుస్వామి దీక్షితులకు తండ్రి) రెండు సంవత్సరములు సంగీతం నేర్చుకున్నాడు. రక్తిరాగములు, దేశీయ రాగములు, కీర్తనలు, పల్లవి, స్వరకల్పనలు - స్వరజ్ఞానం కలిగేవరకూ అభ్యసించేడు. మోహన స్వరజతి "మోడిశాయ మేరగాదని", ఉసేనిరాగం స్వరజతి "ఔరా నాసామి వినరా". స్వరజతులు, పదములలోని సాహిత్యము శృంగార రసంగా - నాట్యోపయుక్తములుగా యీ కాలంలో వున్నాయి. శ్యామశాస్త్రి

కాలంలో స్వరజతులు అధికంగా భక్తిరసంలో వున్నాయి. నాట్యం కంటె సంగీతానికి ఎక్కువ ప్రాధాన్యత గల స్వరజతులు వెలువడినాయి. పచ్చి మిరియం ఆది అప్పయ్య, పొన్నయ్య పిళ్లై పూర్వీకుడైన సుబ్బరాయ ఓదువార్ కూడా స్వరజతులు రచించేరు. వీరభద్రయ్య దర్బారు, జంజూటి, నాదనామక్రియ, నీలాంబరి, ఆనందభైరవి రాగాలలో పదములు రచించేడు. బహుముద్ర కారుడు - వేంకటరమణ, కృష్ణముద్ర, బృహన్నాయకి ముద్రలు కనబడుతున్నవి. యివిగాక-ప్రతాపసింహ, మల్లాజీ పేరున ముద్రలున్నాయి.

**మేలటూరి వేంకట్రామశాస్త్రి :-** తంజావూరు మహారాష్ట్రపాలకులైన శరభోజి శివాజి (1798-1855) కాలము వాడు. ఆంధ్రదేశం నుండి వలసలు వచ్చిన కాశీనాథయ్య, వీరభద్రయ్యల భాగవత కుటుంబము / వంశమునకు చెందినవాడే వేంకట్రామశాస్త్రి - త్యాగరాజుకు సమకాలికుడు అయిననూ - త్యాగరాజు కంటె పెద్దవాడని Dr.V రాఘవన్‌గారు వ్రాశారు. వేంక్రటామశాస్త్రి ప్రసిద్ధగాయకుడు, నటుడు, నాటకకర్త, నారసింహోపాసకుడు. ఈయన రచించిన 'ప్రహ్లాదచరిత్ర' యక్షగానమును నాటినుండి నేటివరకూ తంజావూరు నందలి గ్రామములలో నృసింహ జయంతినాడు ప్రదర్శిస్తున్నారు. రుక్మాంగద, మార్కండేయ చరిత్రలు, ఉషాపరిణయం, సంత్సంగరాజ నాటకం, హరిశ్చంద్ర నాటకములు, అద్వైత కీర్తనలు, "చిందు" అనే గేయాలు రచించేడు. "చిందులు" శృంగార రసాత్మకములైన రచనలు నాదనామక్రియ రాగంలోని "చిందు"

**పల్లవి :** తళుకు బెళుకు కులుకుగల మితారిరా యేరా నాసామి। యిందులో "మల్లాజేంద్రా" - అనునది 'మల్లాజీ' రాజుపై రచించి నట్లున్నది. యితని రచనలలో రూపకాలంకారమలు, అను ప్రాసలు, వింతయైన లయ విన్యాసాలు విరివిగా కనబడతాయి. వేంకటరామశాస్త్రి రచించిన నాటకాలలో గల రక్తి, అపూర్వ రాగాలు - దరువులు, కీర్తనలు - కర్ణాటక సంగీత పరిశోధకులకు కావలసినంత సంగీత చరితాంశములను యివ్వగలవు. వీరు రచించిన ఉసేని రాగ స్వరజతిని ఈయన వద్దనే తిరువారూరు కమలమ్మ అనే నట్టువరాలు నేర్చుకొని, అనేక ప్రదర్శనలు చేసినది. ఈమె ముద్దుస్వామి దీక్షితుల వద్ద కూడా కొన్ని రచనలు, పద వర్ణములు నేర్చినది. వేంకటరామశాస్త్రి పచ్చి మిరియం ఆది అప్పయ్యతో చాలా స్నేహంగా వుండి - వారు వ్రాసిన స్వరమెట్టులకు - సాహిత్యమును కల్పన చేసి యిస్తూవుండేవారని సంగీత సంప్రదాయ ప్రదర్శినిలో వున్నదిట.

మేలటూరి వేంకటరామశాస్త్రి వెలనాటి తెలుగు బ్రాహ్మణుడు. శ్రీవత్సగోత్రీకుడు. గోపాలకృష్ణార్యుని కుమారుడు. లక్ష్మణార్యునికి శిష్యుడు. దేవీపూజా, నారసింహోపాసకుడు. త్యాగరాజు యీయన సాహిత్యమును ప్రశంసించగా, వేంకట్రామశాస్త్రి త్యాగరాజు ధాతు కల్పనా వైదుష్యమును మెచ్చుకొనెడివారుట. వేంకటరామశాస్త్రి నటనా సామర్థ్యమును గురించి అనేక గాథలు చెపుతూ వుంటారు. కూచిపూడి వారి ఐతిహ్యమును ఒకటి యిక్కడ తెలియజేస్తున్నాను. (వే.రా.ల) మేలటూరు భాగవతమేళముల వారు త్యాగరాజుల వారిని దర్శించుటకు వెళ్ళిన అనేక సందర్భములలో సంగీత చర్చలు జరుగుట అలవాటు, వీరభద్రయ్య, వేంకటరామశాస్త్రి - యిరువురును త్యాగరాజునకు సమకాలికులే! భాగవత మేళములవారు ఒక పర్యాయము త్యాగరాజుగారిని యీ విధంగా అభ్యర్థించినారట. "అయ్యా! తమరు మహానుభావులు! మహా వాగ్గేయకారులను అయి వున్నారు. అన్ని రాగాములలోను మీరు అనేక రచనలు చేసియున్నారు. మా భాగవత మేళములలో ప్రధానంగా మేము 'ఆనందభైరవి' వుపయోగించుట వచ్చుచున్నది. తమరు ఆనందభైరవిలో కూడా అనేక రచనలు చేసిన యెడల - మేము పాడిన ఆనందభైరవి అంతగా రుచించదు. అందువలన దయతో యీ ఒక్క 'ఆనందభైరవి' ని మాత్రము మాకు దయ చేయండి అని వేడుకొనగా - త్యాగరాజులవారు సమ్మతించిరట. ఒక్కొక్క రాగములోను 3-4 రచనలుకు మించి రచించిన త్యాగరాజుల వారు - యీ ఒక్క రాగములో మాత్రమే ఎక్కువ రచనలు చేయలేదట!!!

* యీ విషయమును యీనాటికిని కూచిపూడి నాట్య భాగవతులు స్మరించుకుంటూ వుంటారు. అయితే !!! త్యాగరాజు గారిని అడిగిన వారు మేలటూరు వీరభద్రయ్య గారా??? లేక / మేలటూరు వేంకట్రామశాస్త్రిగారా??? అనునది రూఢిగా తేలలేదు!!! సంగీత పరిశోధకులెవరికైననూ -"రూఢిగా" తెలిసిన యెడల 'గానకళ' ద్వారా తెలియజేయగలరు (వే.రా.ల).

**"వాగ్గేయకారాగ్రణి " రాజగోపాలకవి :** యితడు రచించిన మహా ప్రబంధ రచన - "భక్త జన పారిజాతము". యిందులోని ఒక గద్యలో - తనను గురించి యీ విధంగా చెప్పుకున్నాడు. "ఇది చింతామణి మంత్రజప లబ్ద చతుషష్టి కలాకలాపాభిరామ గుంటూరి రామకృష్ణ కవిసార్వభౌమనందన, గోపాల విద్వత్కవీంద్ర తనయ వేదాది విద్యా మనీషాభిరామ"రాజగోపాలకవి వాగ్గేయ కారాగ్రణి". ఇతడు ప్రతాపసింహ మహరాజు కుమారుడైన అమరసింహుని

కాలంలోను శరభోజి కాలంలోను కూడా ఉన్నట్లు తెలుస్తోంది. యితడు పద వర్ణములకు ప్రతిగా మధ్యమకాల చిట్ట స్వరములతో, తాళజతులను అనుసరించే స్వరతానాలు నృత్యానికి అనుకూలంగా వుండుటచేత పదవర్ణములు వలెనే – యతని తానవర్ణాలు కూడా నాట్యంలో కూడా ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. యితడు అనేక అట తాళ వర్ణములు, తాన వర్ణములు రచించేడు. యితడు పదపర్ణములకు ప్రతిగా మధ్యమ కాల చిట్ట స్వరములతో, తాళజతులను అనుసరించే స్వరతానాలు నృత్యానికి అనుకూలంగా వుండుటచేత పదవర్ణములు వలెనె – యితని తాన వర్ణాలు కూడా నాట్యంలో కూడా ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. యితడు రచించిన కీర్తనలు "వేంకట" ముద్ర కలిగి వున్నాయి. తోడి – అంబనాదు, నాటకురంజి – 'నీదుమూర్తిని', కాంభోజి – 'హరిసర్వ', కల్యాణి – "మహిషాసురమర్థిని", మోహన 'శ్రీపురవాసిని", "శ్రీరమారమణి", భైరవి – "మహాత్రిపురసుందరి";కాంభోజి, తోడి, కల్యాణి రాగంలో "వనజాక్షి" యీనాటికి సంగీత కచ్చేరిలో విద్వాంసులుగా గానం చేస్తూవున్న అటతాళవర్ణములు. వరిక, గమకములు, స్వరకల్పనా చాతుర్యమును – శార్గదేవుడు నిర్వచించిన "రూపకాలప్తి" ననుసరించి "పల్లవి" పాడుటలో సమర్థుడు. యితనికి సంగీతము, నృత్యమునందు కూడా విశేషమైన పాండిత్యమున్నట్లుగా తెలియుచున్నది. రాజ గోపాలకవి యొక్క తాతగారు గాని /లేక/ వారి కంటె పూర్వులు గాని తంజావూరుకు వలస వెళ్ళిన వారై యుందురనియు, వెలనాటి వాడైన మేలటూరు వేంకటరామశాస్త్రికి బంధుకోటిలోని వాడనియు కొందరు పరిశోధకులు అభిప్రాయపడినారు.

**గమనిక:** కాకతీయ గణపతి దేవుని సామ్రాజ్యంలో కృష్ణానదీ పరివాహక ప్రాంతములైన వుభయ కృష్ణానదీ తీరములలో – గుంటూరు (నేడు) ప్రాంతములోని కొంత భాగము కూడా కృష్ణామండలముగానే వ్యవహరించబడినది.

గుంటూరు ప్రాంతవాసీయులకు సంబంధించిన యీ "రాజగోపాలకవి" వాగ్గేయకారాగ్రణియైన వాడు – "పల్లవి" గానము చేయుటలో ప్రసిద్ధిపొందిన "పల్లవి గోపాలయ్య" సాహిత్యంలో "కవివరేణ్యుడు" – సంగీతంలో "వాగ్గేయకారుడు" "గాయకుడు"గా – "పల్లవిగోపాలయ్య".

**మూవనల్లూరు సభాపతయ్య** : ఆంధ్రదేశములోని కృష్ణా, గుంటూరు జిల్లాల నుండి తంజావూరునకు వలసలు వెళ్ళిన భాగవత సంప్రదాయ బ్రాహ్మణ కుటుంబముల వారిలో మూవనల్లూరులో స్థిరపడిన సభాపతయ్య పూర్వీకులు కూడా వున్నారు. వీరి యింటి పేరు "మూవనల్లూరు"గా స్థిరపడిపోయినది. అపర భోజునిగా ప్రసిద్ధి పొందిన రెండవ శరభోజి (1798–1832) – రెండవశివాజి (1832 – 1855) మధ్యకాలంలో సభాపతయ్య జీవించేడు. 1860 ప్రాంతంలో తంజావూరు నందలి "రాజమన్నార్గుడి" యందుగల "రాజగోపాలస్వామి" పై యితడు అనేక పదములను భక్తితో చేయుట చేత "మన్నార్గుడి సభాపత్యయ్య" అని కూడా వ్యవహరించేరు. ములకనాటి వైదిక బ్రాహ్మణుడు. త్యాగరాజు కూడా ములకనాటి వైదిక బ్రాహ్మణులే! "సీతా స్వయంవరం" కథను శృంగార రస పదములతోను, పాటలతోను రచించేడు. సభాపతయ్య గొప్ప నాట్యాచార్యుడు. యితడు స్త్రీ వేషం వేసి, స్వయంగా పాడుతూ పదాభినయం చేసేవాడుట. ఒకసారి శరభోజి–II వారి ఆస్థానంలో స్త్రీ వేషంతో నాట్యప్రదర్శన చేయగా – ఆస్థానమందలి పండితులు, రాజబంధు వర్గమువారు, ప్రేక్షకులే గాక రాజు కూడా – ఆ నటించుచున్నది స్త్రీ యే అని భ్రమపడినారుట. తరువాత అసలు విషయము తెలిసిన శరభోజి సభాపతయ్యను ఘనంగా సన్మానించ దలచినాడట. సభాపతయ్యను "కోరినది యిస్తాను" అనగానే సభలోని వారందరును అతడు భూములు – గొప్పధనం – నవరత్నాల ఆభరణాలో – గజతురగాదులో కోరుకుంటాడని వూహించేరు. కాని సభాపతయ్య వినయంగా "మహారాజా! తమరు మీ అంతఃపురంలో కొలువై యున్న శ్రీ కృష్ణ విగ్రహాన్ని దయతో యిప్పించండి" – అనగానే శరభోజి వారు ఆశ్చర్యపడి – "యిదేమి? యింత చిన్న కోరికా! యింకా విలువైనవి ఏవైనా కోరుకో"! అనగానే సభాపతయ్య అంగీకరించక "మీరు దయతో శ్రీకృష్ణ విగ్రహాన్ని యిప్పిస్తే – నేను మా యింటిలో నిలుపుకుని భక్తితో పూజించుకుంటాను. అటుగాక – తమరు నాకు విలువైన సంపదలను బహూకరించినచో – ధనమదాంధతచే శ్రీకృష్ణస్వామిని మరిచిపోయే అవకాశం వుంది. అందువల్లనే బహుమానములను తీసికొనజాలను" అని మనవి చేయగా శరభోజి సభాపతయ్య కోరికను మన్నించి "శ్రీకృష్ణస్వామి" వారి విగ్రహాన్ని అతనికి సమర్పించినారట.

శరభోజి–II యక్షగాన ప్రదర్శనలను చాలా ప్రోత్సహించుటయే గాక – అందులకు "సబ్బనీసు" అను ఒక ప్రత్యేకాధికారిని కూడా నియమించేడు. (పదవి పేరు "సబ్బనీసు")

* కూచిపూడి భాగవత మేళముల వారి యిలవేల్పు "రాజగోపాలుడు". తంజావూరు "మన్నారు రాజగోపాలుడు" గా నేను విని యున్నాను (వే.రా.ల) బహుశా యీ కాలము నుండియే మనకు "మన్నారు" పదము తెలియుచున్నది. సిద్దేంద్ర యోగి యిష్టదైవము "రాజగోపాలుడు"

రిఫరెన్సు : తె.వి.స/ సంస్కృతి/వాల్యూమ్ 3/ పుట -52.

''అరవదేశమందలి వైష్ణవ సంప్రదాయమువలన అనేక అరవపదములు తెనుగు నందు ప్రవేశించినవి. "శ్రీ" శబ్దభవమైన "తిరు" అనునది పూజ్యార్థముగ పూర్వ పదముగా అరవములో వాడుట కలదు. తిరు - మల, తిరు మంజనము గ్రామముల పేర్లు- తిరుమల, తిరుపతి, తిరుత్తణి మొదలైనవి. కొన్ని శబ్దములు సంస్కృతమునుండి అరవమునకు వచ్చినవి. అరవములోని వైకృతులు తెలుగున ప్రవేశించినవి. కాని స్వతంత్రముగా సంస్కృతము నుండి తెలుగునకు రాలేదు. దేవతలు - వారి భక్తులపేర్లుగా వచ్చినవి - గరుడాళ్వారు, అలమేలుమంగ, మన్నారు, నాంచారి, అళగసింగరి" మొదలైనవి.

పైని చెప్పబడిన "శ్రీ" శబ్దము "శ్రీ" మన్నారాయణ" అను విధముగా "శ్రీ" రాజగోపాలస్వామి" అనుటకు బదులుగా "మన్నారు" రాజగోపాలస్వామి" అని వ్యవహరించి యుందురు. పూర్వకాలమందు 'దేవత' కొలువై యున్న ఆ గ్రామమునకు ఆ దేవత పేరుతోనే గ్రామనామము స్థిరపడుట కలదు. గుడి=కోవెల=ఆలయము="మన్నారు". రాజగోపాలుని "గుడి" యన్న గ్రామం "మన్నారుగుడి/ మన్నార్గుడి" గా స్థిరపడి యుండును. (వే.రా.ల అభిప్రాయం) (కూచిపూడి నాట్య భాగవత మేళముల వారికి పరిశోధనాంశము)

కూచిపూడి వారి ఐతిహ్యములో నారాయణతీర్దులవారికి 'సిద్ధప్ప' అను శిష్యుడు వుండెడివాడనియు, అతనే సిద్దేంద్రయోగి అయి వుండవచ్చుననియు కలదు. నారాయణ తీర్థులు తంజావూరు నందలి అచ్యుతప్పనాయకుడు బహుమానముగా యిచ్చిన ఐదు అగ్రహారములను (అచ్చుతాబ్ధి) సందర్శించినట్లు చరిత్రాధారములున్నవి.

**నారాయణతీర్థులు - రెండవ శరభోజిల జీవితకాలము వ్యత్యాసము/ అంతరము** కేవలము ఒక శతాబ్దము. చరితాంశములో యీ వ్యవధి చాలా తక్కువగానే పరిగణించబడును. త్యాగరాజు గురువు అయిన శొంఠి వేంకటరమణయ్యగారికి పరమగురువులు. తంజావూరుకు వలసలు వచ్చిన ఆంధ్రదేశపు బ్రాహ్మణ భాగవత మేళలములకు చెందిన "యక్షగాన" వాగ్గేయ కారులందరును - క్రమముగా దేశి యక్షగాన సరళిని సంస్కరిస్తూ వచ్చేరు. సంగీత నాట్యములకు ప్రాధాన్యతనిస్తూ వచ్చేరు.అందువలన యివి రాజాస్థానములు, దేవాలయములందును ప్రదర్శనా యోగ్యములైనవి. దేవాలయము లందు ప్రత్యేకమైన యక్షగానములే ప్రదర్శించేవారు. మూవనల్లూరు సభాపతయ్యకు పూర్వమే స్త్రీ పాత్రను కూడా పురుషులే ప్రదర్శించు సంప్రదాయము వున్నట్లు సిద్దేంద్రయోగి వలన తెలియుటచేత - సిద్దేంద్రయోగి (నారాయణతీర్థులశిష్యుడు) ఆరాధ్య దైవము "రాజగోపాలుడు" - యీమన్నారు రాజగోపాలుడు" ఒక్కరే అయి వుందురని భావించవచ్చునా??? గురువైన తీర్థులవారితో కలసి "సిద్ధప్ప" కూడా యీ క్షేత్ర దర్శనము చేసి యుండెనా??? ఇవి సందేహములు???

**ఊత్తుకాడు వెంకట సుబ్బయ్య :** తంజావూరుకు వలసలు వెళ్ళిన అనేక బ్రాహ్మణ భాగవతమేళములలో కొందరు "ఊత్తుకాడు" లో స్థిరపడినారు. వారిలో "ఊత్తుకాడు" వెంకటసుబ్బయ్య సంస్కృత, ఆంధ్ర, తమిళభాషలలో కీర్తనలు, నాట్యానుకూలమైన గేయరచనలు చేసేడు. ఊత్తుకాడు, మేలటూరు, శూలమంగలం, మూవనల్లూరు గ్రామాలలో వేదశాస్త్ర సంస్కృతాంధ్రాది భాషా వేత్తలయిన ఎన్నో పండిత కుటుంబాలున్నాయి. వీరందరు నాట్యాచార్యులుగా, సంగీత సాహిత్య నాటకాది రచనలు చేసిన వాగ్గేయకారులుగా ప్రసిద్ధిపొందేరు. వెంకటసుబ్బయ్య రచనలలో యీ నాటికీ ప్రసిద్ధముగా వినబడుచున్న కొన్ని రచనలు - మోహనరాగంలో ''స్వాగతం కృష్ణా - శరణాగతం కృష్ణా'', అభేరిరాగంలో బృందనృత్యగీతి - రాసలీల కథ - "మధుర మధుర వేణుగీత మోహన", ఆరభిలో ''నీలజీమూతమాలతీమాల''. పూర్వము నటవృత్తిని బ్రాహ్మణేతరులు మాత్రమే చేసెడివారు. 14 వ శతాబ్ద పూర్వము "యక్షగానక్రియ" గాన రూపంలోనే వుండెడిది. తరువాత కాలంలో బ్రాహ్మణులు యీ యక్షగాన ప్రదర్శనా విధానమును స్వీకరించి - శాస్త్రీయత కల్పించి, పండిత శాస్త్ర గౌరవ మర్యాదలను చేకూర్చారు. క్రీ.శ 1430 శ్రీనాధుని "క్రీడాభిరామ" రచన తరువాతనే సిద్దేంద్రయోగి - కూచిపూడి బాలురు గజ్జెకట్టి భామవేషము వేయుట ప్రచారం జరిగి వుండే అవకాశం వున్నది.

## సవరణ

గత సంచిక (ఫిబ్రవరి) 'తంజావూరులో ఆంధ్రదేశ విద్వాంసులు - సంగీత పరిణామములు' వేమూరి రామలక్ష్మి గారి వ్యాసంలో 5వ పేజి "క్రీ॥శ॥ 13వ శతాబ్ది" పేరాలో 10 ప్రకరణములతో కూడిన "చతుర్దండి ప్రకాశిక"ను వెంకటమఖి రచించెను. అని చదువుకోవాలి.

అలాగే 10 వ పేజి ''ఈ కాలమునకు'' పేరాలో 'రామామాత్యుడు' వీణలో "స్వయంభూధ్వనులు".... అని మార్చి చదువుకో ప్రార్థన. **॥సం॥.**

సుధాతరంగం-25

# మరపురాని విద్వాంసుడు - అంపోలు

- మోదుమూడి సుధాకర్



తెలుగు నేలను పుట్టి, వాయులీనాన్ని చేపట్టి, సంగీతంతో శ్రోతల మది కొల్లగొట్టి, భరతదేశమెల్ల చుట్టి, తనదైన శైలిని నిలబెట్టి, అంతలోనే అందరిని వదలిపెట్టి.. వెళ్ళిపోయిన గొప్ప సంగీత విద్వాంసులు అంపోలు మురళీకృష్ణగారు. ఉత్తరాంధ్రలో శ్రీకాకుళం జిల్లా ఆయన స్వస్థలం. తల్లి తాయారమ్మగారు మంచి కవయిత్రి. వారిది వైష్ణవ సంప్రదాయమైనా, శైవ ద్వేషమయితే ఉండేది కాదు.

మురళీకృష్ణగారు సంగీతంలో చిన్న నాటనే ప్రవేశించినా, విజయనగరం మహారాజా కళాశాలలో 'వాయులీన విద్వాంసులు' శ్రీ ద్వారం నరసింగరావు నాయుడు, శ్రీ కె.వి. రెడ్డిగార్ల శిష్యరికంలో పరిణితి సాధించారు.

కొంత కాలం హైదరాబాద్‌లో ఉండి, జీవనోపాధి కోసం హరికథలకు, లలిత సంగీత కచేరీలకు, నృత్య కార్యక్రమాలకు తన వాయులీన సహకారం అందించి, అన్ని రకాల సంగీతాలపై ఒక అవగాహన, పట్టు సాధించారు.

అదే సమయంలో అండమాన్ దీవులలో పోర్ట్ బ్లెయిర్ రేడియోలో వైలిన్ కళాకారుని ఉద్యోగం ప్రకటించబడింది. దానికి దరఖాస్తు చేయగా, ఎంపిక అయ్యారాయన. అక్కడ కొంతకాలం పనిచేసి, బెజవాడ రేడియో కేంద్రానికి బదిలీపై వచ్చారు.

బహుముఖమైన మురళీకృష్ణగారి ప్రతిభను చక్కగా వినియోగించుకొంది ఆకాశవాణి. ఆయన వైలిన్ వాయించటమే కాక, చక్కగా శాస్త్రీయ, లలిత సంగీతం పాడేవారు, హృద్యంగా బాణీలు కట్టేవారు, నాటికలలో పాల్గొని, విభిన్న పాత్రలు పోషించేవారు, పరిచయ కార్యక్రమాలు నిర్వహించేవారు. కొంతకాలం సంగీతశాఖ నిర్వహణ బాధ్యత కూడా సమర్థవంతంగా నిర్వహించారు.

నేను 1991 లో రేడియో ఉద్యోగంలో చేరాక ఆయనతో సాన్నిహిత్యం మరింత పెరిగింది. వందలాదిగా నా గాత్ర కచేరిలకు ఆయన వాయులీన సహకారం అందించారు. సునిశితమైన శ్రుతి జ్ఞానం ఆయన సొత్తు. యువవాణి కళాకారులైనా, లబ్ధ ప్రతిష్ఠులైన విద్వాంసులకైనా ఒకేరీతిగా మనసు పెట్టి, సహకరించేవారు. శ్రీయుతుల వోలేటి వెంకటేశ్వర్లు, బాలమురళీకృష్ణ, హైదరాబాద్ సోదరులు... ఒకరేమిటి.. ప్రతి ఒక్కరూ అంపోలువారి సహకారాన్ని కోరుకొనేవారు. ఒకప్పుడు అన్నవరపు రామస్వామి (వైలిన్) దండమూడి రామమోహనరావు (మృదంగం గార్ల జంట ఎలాగో, తరువాతి తరంలో అంపోలు మురళీకృష్ణ (వైలిన్), మహాదేవు లక్ష్మీనారాయణరాజు (మృదంగం) గార్ల జంటను ప్రధాన కళాకారులు, సభా నిర్వాహకులు ఎక్కువగా కోరుకునేవారు.

మురళీకృష్ణగారు మంచి పొడగరి. స్ఫురద్రూపి. నిలువు బొట్టుపెట్టుకొని, సదా ప్రసన్నవదనంతో అందరికీ దర్శనమిచ్చేవారు. మాట ఎంతో మృదువుగా ఉండేది.

రేడియోలో ఉన్న సమయంలో ఆయన అందరినీ నవ్విస్తూ, ఉల్లాసంగా కనబడేవారు. తన వైలిన్ కమానుతో ఏమి కనికట్టు చేసేవారో తెలియదు కానీ, ప్రతివారినీ పేరుపెట్టి, వైలిన్తో పలకరించేవారు. ఆయన వైలిన్ వాద్యం మాట్లాడేది... పాశ్చాత్య బాణీలు కూడా అలవోకగా పలికించేవారు. ఆయన వైలిన్ డ్యూటీలో ఉంటే, లలిత సంగీత కార్యక్రమాలు నాకు నల్లేరు మీద నడకలా ఉండేవి. ఆయనను దృష్టిలో పెట్టుకొని, కొన్ని ఘజల్స్ వంటి బాణీలు కట్టాను నేను. వాటికి అప్పటికప్పుడు ఆయన వైలిన్ పై వాయించిన

నేపథ్య సంగీతం, అనన్య సాధ్యం. హిందుస్థానీ కళాకారులకు వైలిన్ పై 'లెహ్రా' కూడా అవసరమైనప్పుడు అందించేవారాయన!'వాద్యగోష్ఠి' కార్యక్రమానికి ఆయనే సంధానకర్తగా వ్యవహరించేవారు.

సంగీత విద్య పట్ల ఆయనకు ఎంత నిబద్ధత ఉండేదంటే, తాను సహకరించబోయే విద్వాంసుల వద్దకు వెళ్ళి, వారు ప్రదర్శించబోయే అంశాలు ముందుగా తెలుసుకొని, వాటికి నూరుశాతం న్యాయం చేసిన సందర్భాలు నేనెరుగుదును. రాగం, తానం, పల్లవులకు ఆయన ఎంత ఖచ్చితంగా సహకరించేవారంటే, ఆ సాహిత్యం స్పష్టంగా ఆయన వాయులీనంలో శ్రోతలకు వినబడేది.


రేడియోలో పదవీ విరమణ చేసిన తరువాత, ఇంటివద్ద సంగీత పాఠాలు చెప్పటం ముమ్మరం చేశారాయన. ఎంతోమంది విద్యార్థులకు శ్రద్ధగా సరళీవరుసల నుండి పోస్ట్ గ్రాడ్యుయేషన్ వరకూ శిక్షణ ఇచ్చేవారు.

ఏలూరు మహతీ మ్యూజిక్ అకాడమీ వారిచే 'వాయులీన సుధాకర', బెజవాడ 'గాయకసార్వభౌమ' సంగీత పరిషత్ వారిచే 'సునాద సుధానిధి' ఇత్యాది బిరుదులందుకున్నారు. 2003 వ సంవత్సరం, బాలమురళీకృష్ణగారి చేతులమీదుగా 'సంగీత విద్వన్మణి' బిరుదాన్ని 'శ్రీ రామానందభారతి సద్గురు సంగీత సభ' వారిచే అందుకున్నారు.

అంతగొప్ప టాప్‌గ్రేడ్ విద్వాంసులైన అంపోలు మురళీకృష్ణగారు, భారతదేశంలో మాత్రమే కచేరీలు నిర్వహించారు. విదేశియానం చేసే అవకాశం ఆయనకు రాలేదు. అందుకు ఆయన ఎన్నడూ ప్రయత్నమూ చేయలేదు.

ఆయన వాయులీన సహకారం అందించిన ఆఖరి కచేరీ మా 'స్వరఝరి' సంస్థదే.. ఆ మరునాడు అస్వస్థులై, ఎవరూ ఊహించని విధంగా మరికొద్ది రోజులలోనే తన 65వ ఏట, 2008 లోస్వర్గస్థులయ్యారాయన. అప్పటికి ఆయన చేరుకోవలసిన కీర్తిశిఖరాలెన్నో మిగిలిపోయాయి. వారి సంగీతంలో సేదదీరాల్సిన శ్రోతల అంతరాళాలెన్నో బావురుమన్నాయి. ఆయన అంగుళుల కదలికలో జీవం పోసుకోవాల్సిన రాగాలెన్నో మూగవోయాయి.,,

అయితే, బహుకొద్దిగ అయినా, ఆయన వాయులీన వాద్యం రేడియోలోను, ప్రయివేట్ ఆడియో రికార్డింగులలోనూ వినే అవకాశం మాత్రం ఉంది. అటువంటి ప్రతిభామూర్తిని కన్న వారెంత ధన్యులో!....



# మోహనరాగము

శ్రీమతి మల్లాప్రగడ అనసూయాదేవి, సెల్ : 9849116944

మోహన రాగము సమ్మోహనమే. అతి ప్రసిద్ధరాగము. చాలా ప్రాచుర్యము పొందిన రాగము. మోహనము యొక్క ప్రాచీన నామము కొండమలహరి. ఈ రాగమును హిందూస్థాని సంగీతమునందు భూపాలి గాని భూప్ అని కాని అంటారు. భక్తి, వీర,శృంగార ప్రధానమైన రాగము. ఉపాంగరాగము, రక్తిరాగము, ఔడవరాగము (Pentatonic Scale) వర్జ్యరాగము, సర్వస్వరగమ కవరిక రాగము. మోహనను రేవగుప్తి అనుట కూడ గలదు. ఇది జన్య రాగము. 28 హరికాంభోజి జన్యము. షడ్జము, చతుశృతి రిషభము, అంతరగాంధారము, పంచమము, చతుశృతి ధైవతము, తారషడ్జమము. రిషభ,గాంధార, ధైవతములు రాగ చ్ఛాయ స్వరములు.

ఆరోహణము : సరిగపదసఁ

అవరోహణము : సఁదపగరిస

(Model Shift of Tonic) గ్రహభేదము ద్వారా కొత్త రాగాలు ఉద్భవించుట అందరికి తెలిసిన విషయమే. ఈ పద్ధతిలో సంపూర్ణ రాగాలు సంపూర్ణ రాగాలనూ, షాడవరాగాలు షాడవరాగాలనూ, ఔడవరాగాలు ఔడవరాగాలనూ ఇచ్చును.

మోహన ఆరోహణలోనూ, అవరోహణలోనూ ఒకే రకమైన స్వరములన్నాయి.

| | |
|---|---|
| స రి గ ప ద సఁ రిఁ గఁ పఁ దఁ సఁ | (మోహన) |
| స రి మ ప ని సఁ | (మధ్యమావతి) |
| స గ మ ద ని సఁ | (హిందోళము) |
| స రి మ ప ద సఁ | (శుద్ధసావేరి) |
| స గ మ ప ని సఁ | (శుద్ధ ధన్యాసి) |

మోహన రిషభమును షడ్జము చేసిన మధ్యమావతి

మోహన గాంధారమును షడ్జము చేసిన హిందోళము

మోహన పంచమమున షడ్జము చేసిన శుద్ధసావేరి

మోహన ధైవతమును షడ్జము చేసిన శుద్ధ ధన్యాసి వచ్చును.

గగ పప దద సస (జంటస్వరములు) దగరిసదప, దరిసదప, గదపగరి, రిపగరిస (దాటుస్వరములు) సదపగదపగరిస, దపగరిస, సరిగపదస, రిసాదపదస దాప గరి (విశేష సంచారములు) రాగచ్ఛాయను తెలుపుతాయి. అన్నివేళల పాడదగురాగము. కాని రాత్రి వేళ సమంజసము. అన్ని రకముల రచనలు ఈరాగమందున వాగ్గేయ కారులు రచించియున్నారు.

మోహనమున కొన్ని త్యాగరాజ కృతుల భావసౌందర్యము ఆనందించుదాము :

### 1. "ననుపాలింప"

ప॥ నను పాలింప – నడచివచ్చితివో నా ప్రాణనాథ

అ.ప॥ వనజనయన మోమును జూచుటే.జీ
వనమనినెనరున – మనసు మర్మము తెలిసి ॥ ॥నను॥

చ॥ సురపతి నీలమణి నిభ తనువుతో
ఉరమునముత్యపు –సరులచయముతో
కరమున శరకో – దండకాంతితో
ధరణితనయతో – త్యాగరాజార్చిత ॥ ॥నను॥

ఓ రామా! నా ప్రాణనాథా! నను రక్షించుటకు నా వద్దకు నడచి వచ్చితివా! వనజనయనా! రామా నీ ముఖమును చూచుటే నా జీవనమని, నా మనస్సులోని రహశ్యమును తెలిసికొని ప్రేమతో నడచివచ్చితివా! ఇంద్ర నీలమణి వంటి శరీరముతో, వక్ష స్థలమందు ముత్యాలపేరుతో, చేత విల్లు ధరించి సీతమ్మతో కూడి నను పాలించుటకు నడచి వచ్చితివా! అని అయ్యగారి ఆనందము.

ఈ కృతి రచనకు ఒక ఇతిహాసము గలదు. త్యాగయ్యగారి కుమార్తె సీతాలక్ష్మమ్మ పెండ్లికి శిష్యులందరూ ఎన్నో రకములయిన బహుమతులు తెచ్చి యిచ్చినారు. వాలాజిపేట వెంకటరమణ భాగవతార్ త్యాగయ్యగారి శిష్యులలో ముఖ్యులు. వారుండునది వాలజపేట. ఆకాలమున రైలు సదుపాయములు లేవు. కనుక వెంకటరమణ భాగవతార్ తాను స్వహస్తముతో కోదండరాముని చిత్ర పటము చిత్రించి దానిని తన భుజముపై నిడుకొని, వాలాజిపేట నుండి తిరువయ్యారు నడచివెళ్ళి అయ్యావారికి సమర్పించిరట. ఆ కోదండరాముని చూడగానే త్యాగయ్యగారు భక్తిపరవశులై, అమితానందభరితులై, శ్రీరాముడే తన యింటికి వచ్చినట్లు భావించి, "ననుపాలింపనడచివచ్చితివా" అని కోదండ రాముని ఆసువుగా ధాతు మాతులతో చిత్రీకరించెను. ఇప్పటికిని ఆ పటము తిరువయ్యారులో అయ్యావారింట కాననగును.

## 2. భవనుత

ప॥ భవనుత! నా హృదయమున రమింపుము, బడలికదీర...

అ.ప భవతారక నాతో బహుపల్కిన. బడలికదీర... కమల సం॥ భవనుత॥

1చ పవనసుతప్రియ! తనకైతిరిగిన బడలికతీర
భవనము జేరి నను తెరపించిన బడలికదీర..... కమల సం॥ భవనుత॥

2చ వరగమగు నైవేద్యములను సేయని బడలిక దీర
పరవలేక సరిపోయినట్టాడిన ..బడలిక దీర... కమల సం॥ భవనుత॥

3చ ప్రజల జేసినను బ్రోవను కొన్న బడలికదీర.....
ప్రభువు నీవు త్యాగరాజునికి... బడలికదీర.... కమల సం॥ భవనుత॥

ఓ రామా! నీ బడలిక తీరే లాగ నా హృదయములో ఆనందముతో నివసించుము. సంసార బంధనముల నుండి తరింపజేయ స్వామీ! నాతో పెక్కుమాటలు మాట్లాడి అలసిపోయిన స్వామీ, నీ బడలిక తీరునట్లు నా హృదయములో నివసించుము. హనుమంతునకు ప్రియమయిన రామా! అమ్మతో కలిసి నా యింటికి వచ్చి నా ఆకలి తీర్చిన స్వామి, బడలిక తీరునట్లు నా హృదయములో నివసించుము. నైవేద్యములు చాలకపోయినా, చాలినట్లు పలికినావు, నన్ను రక్షించినావు. రామా! నీవు నా ప్రభువుగదా, కనుక నా హృదయమున నివసించి బడలిక దీర్చుకుని ఆనందించవయ్యా స్వామి.

ఒకనాడు అయ్యగారు తినుటకేమిలేక పస్తు వుండిరట. ఆ నాడు రాత్రి ఒక వృద్ధుడు భార్యా సమేతముగా, సేవకుని తీసుకుని త్యాగయ్య ఇంటికి వచ్చారట. అయ్యగారు, ఇంట్లో ఏమిలేనందున, అతిధులకు ఏమి ఇయ్యలేకపోతినే అని ఖిన్నులైరట. అప్పుడు ఆ వృద్ధుడు "త్యాగూ, చింతించకు, మా దగ్గిర వంటసామగ్రి యున్నది, మా సేవకుండు మనకు వండి పెట్టగలడు అని చెప్పి, సేవకుడు వండగా అందరూ తృప్తిగా భోజనము చేసిరట. భోజనము అయిన తర్వాత, ఆ వృద్ధ దంపతులు, వారి సేవకుడు త్యాగయ్య గారి చేత కీర్తనలు పాడించుకుని, ఆనందించి, తెల తెలవారుచుండగా మేము వెళ్ళి వస్తామని గుమ్మము దాటి అదృశ్యులయినారట. ఆ వచ్చినది సీతారాములని, తమకు వంటచేసి పెట్టినది ఆంజనేయస్వామియని గుర్తించి, తనకు, ఆకలిగొన్న తనకు అన్నం పెట్టుటకు భగవంతుడు దిగివచ్చినాడని, రామా! అయోధ్య రాజభోగములనుభవించుస్వామి నాకోసం ఎంత శ్రమపడ్డావు స్వామి, ఎంత అలసిపోయావో, ఆ అలసట తీరేలాగ, బడలిక తీరేలాగ నా హృదయమున సుఖముగా నుండుము. అని "భవనుత, నా హృదయమున రమింపుము" అను కృతిపాడినారట.

## 3. మోహనరామా...

ప॥ మోహనరామా! ముఖజిత సోమ – ముద్దుగా బల్కుమా!॥మోహన॥

అ.ప॥ మోహనరామా! మొదటి దైవమా
మోహము నీపై మొనసి యున్నదిరా ॥మోహన॥

చ॥ ధర, మను జావతార మహిమనువిని
సురకిన్నరకింపురుషవిద్యాధర
సురపతి విధి విభాకర చంద్రాదులు
కరగుచు ప్రేమతో,
వర మృగపక్షివానర తనువులతో
గిరిని వెలయు సీతావర! చిరకాలము
గురి తప్పక మైమరచి సేవించిరి
వరత్యాగరాజువరదాఖిల జగ ॥న్మోహన॥

త్యాగయ్య గారి శిష్యులలో తంజావూరు రామారావు శిష్యబృందానికి లీడరు వంటివారు. ఎల్లప్పుడు త్యాగరాజు వెంటనే వుండేవారట. త్యాగయ్యగారు తీర్ధయాత్రలు చేసినప్పుడు వెంటనే వుండి కావలసిన సదుపాయములన్ని చూచి పెడుతూవుండేవారట. రామారావుగారు త్యాగయ్యగారిని రాగనామము వచ్చునటుల కృతిని రచింపమని కోరినారట. అప్పుడు "మోహనరామా" అను కృతిని పల్లవిలోనూ, అనుపల్లవిలోనూ రాగనామము వచ్చునట్లు రచనచేసినారు.

రావణ బాధితులయిన దేవతలు తమ బాధను తీర్చుమని క్షీరసాగరమందున్న నారాయణుని ప్రార్థించిరి. నారాయణుడు వారి కభయ మిచ్చి మీమీ అంశముతో, భూమిమీద వానరులుగా పుట్టి నాకు పరివారముగా ఉండి, రావణ సంహారమున నాకు సహాయము చెయ్యండి అని ఆజ్ఞాపించినాడు. చరణమునందు "మృగపక్షి వానర తనువులతో గిరిని వెలయ సీతాపతి" అంటారు త్యాగయ్యగారు. కృతయుగములో బ్రహ్మ ఆవలించితే జాంబవంతుడు పుట్టినాడు. అతడు మృగజాతి. తక్కిన వారంతావానరులు. ఇంద్రుని కుమారుడు వాలి, సూర్యుని కుమారుడు సుగ్రీవుడు. వాయుదేవుని కుమారుడు ఆంజనేయుడు. ఇట్లే వానరులందరూ ఋష్యమూక గిరి మీద వున్న

రాముని సేవించిరి. జటాయువు రావణుడు చేసిన సీతాపహార వృత్తాంతమును రామునికి తెలిపినాడు. సంపాతి లంకలోని సీత జాడను చెప్పి సహాయపడినాడు. అయ్యగారు వాడిన పక్షి శబ్దము జటాయు సంపాతులకు సరిపోవును.

అయ్యగారు రామా! నీవు మోహనకారుడవు. మొదటి దేవుడవు. నాతో ఒక్కసారి ముద్దుగా పలుకరాదా! నీవు మానవావతారములో అతి జగన్మోహన ఆకారముతో వెలెసెదవని తెలిసి, దేవేంద్రుడు బ్రహ్మ, సూర్యచంద్రులు మృగపక్షి వానర శరీరములతో భువియందు జన్మించి ప్రేమతో నిన్ను సేవించిరిగదా! అట్లే నీ సేవను నేను కోరుచున్నాను. నాతో పలికి నాకు వరము లిమ్ము (ప్రార్థనము)

**మోహనలో మరి కొన్ని త్యాగరాజ కృతులు :**

**1.ఎవరూరా నిను వినా గతి మాకు రామా!** నీవు గాక మాకు మరి గతి ఎవ్వరయ్యా. యజ్ఞరక్షకా, నిత్యోత్సవములు గలవాడా. త్యాగయ్యగారు తమ యింట రామ పంచాయతనమునకు మేలుకొలుపు మొదలు పవ్వళింపు వరకూ అన్ని సేవలు జరుపువారని మనకు తెలిసిన విషయము గదా! ఓ రామా! సీతాపతి మురారీ శత్రు గణములను సంహరించువాడా! సముద్రునిచే అర్చింపబడు నీవు రక్షింప సంకోచించకూడదు (ప్రార్థన)

**2.ఎందుకో బాగా తెలియదు :** అయ్యోరామా! జనులీదేహము, ఇళ్ళు, పరిజనులు, చుట్టాలు, పొట్టను పోషించుటకై పెట్టెతో కూడా బెట్టిన ధనము అన్నీ అశాశ్వతమని తెలుసుకోలేక పోవుచున్నారు. అబద్ధాలతో కడుపునింపుకుని, పరుల ధనముకాశించి, సద్గతికి దూరమయి, మరల మరలజన్మనెత్తి, కర్మ ఫలము ననుభవించు చున్నారు.మంచువలె కరగి పోవు సంపదల మీద ఆశవదలి త్యాగరాజు పూజించే శ్రీరాముని భజించుదామని ఎందుకో తెలియకున్నారు (ఆవేదన).

**3. దయరానీ, దయరానీ, దయరానీ దాశరథీ :** ఇది ఒక దివ్యనామ కీర్తన. ఇందు త్యాగయ్యగారి ఆనందము ప్రకటితమవుతుంది. రామా! నీ దయ నా పై ప్రసరిస్తే, కలిగే ఆనందము వివరింప తరమా! దానిని తలచితే మేను పులకరించును, కన్నులలో ఆనంద భాష్పములు నిండును. నిన్ను ఉపాసించు సమయమున ప్రపంచమంతా గడ్డి పరకతో సమానము గదా! నా కోసమే అవతారమెత్తినావా! నా వంటివానిని బ్రోచుటకు దివినించి భువికి దిగినావా! బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులకు మూల పురుషుడవయిన నీవు నా చెలికాడవైతివి! ఆహా ఏమినా భాగ్యము (ఆనందము)

4. **"మాటి మాటికి దెల్పవలెనా! మానసార్చిత చరణ రామయ్య నీతో"** ఇందు త్యాగయ్య రాముని అనేక విశేషణములతో సంబోధించినారు. పంకజవదనా, సరస వినోదా, శంకరప్రియ, సర్వాంతర్యామి, కరుణాసాగర, పరిపూర్ణ, శృంగారశేఖరా, సురవైరి, మంగళరూప, గంగాజనకా, నాపై ఇంతపరాకా, నన్నింక పరీక్షింపక దయ చూడుము (ప్రార్థన)

**5."రామా నిన్నే నమ్మిన వారము - సకల లోకాభిరామ" :** ఓ లోకాభిరామా! మేమందరము నిన్నే నమ్మియున్నవారము. నీవు సుగుణాభిరాముడవు. మంగళ దివ్య విగ్రహుడవు, ముని హృదయములనెడి పద్మములకు నీవు తుమ్మెదవు, పీతాంబరధారీ, మమ్మేలనీకు పరాకేల? మాకు వేరే గతిలేదు నీవేగతి (ప్రార్థన)

**6."రామరామారామారామా యనినంత, రాజస చూపేలరా!!"** ఈ కృతియందు త్యాగయ్యగారు రామునిపై ప్రశ్నలవర్షము కురిపించినారు. రామా నేను పిలిచినకొద్దీ నీవు రాజసదృష్టితో చూచుచున్నావు. నీకు దగునా! ఏమి జన్మమో? ఏమి బ్రతుకోనాది? నా పాటలు నీకాటలుగా వున్నాయా? నీకు హితమైన వారిలో నేను లేనా? ఇదివరలో ఎందరినో రక్షించితివి గదా! వారు చేసినదేమిటి? నేను చెయ్యనిదేమిటి? నీవు రక్షించేవారిలో నేనులేనా? సుగుణాభిరామా? త్యాగరాజ రక్షకా, రక్షించు.

**7."వేదవాక్యమనిఎంచిరి,వెలదులెల్ల సమ్మతించిరి"!** ఇది త్యాగయ్య గారి నౌకాచరిత్రము అను ప్రబంధములోనిది. ఇది గోపికలు, కృష్ణుడు నౌకాయానము చేయు ఘట్టములోనిది. గోపికల యొక్క గర్వమణచుట శ్రీ కృష్ణుని ఉద్దేశ్యము. అహంకారము తొలిగితేనే భగవదనుగ్రహము పొందగలమని తెలియజేయు, శృంగార, భక్తిరసములు మేళవించిన వస్తుకావ్యము ఇది.

**8."జయమంగళం, నిత్య శుభమంగళం" :** మా రామచంద్రునకు, మా లక్ష్మీపతికి, దాసులను రక్షించువానికి, బ్రహ్మరుద్రాదులచే పొగడ బడువానికి, గోవర్ధన గిరిధారికి, నిత్యమై, సత్యమై, నిర్మలంబైన సూర్యవంశతిలకునకు, ధీరునకు, రాజాధిరాజునకు, కోటి సూర్యతేజునకు, రామరత్నమునకు దివ్యమంగళము.

**మోహనరాగంలో పల్లవి : "సరసిజాక్షినేలుకోరాసార్వభౌమ"**

**ఆదితాళతిశ్రగతిలో :**

సససస సదప గదప గగరి। సా;; ॥ సాసా పగపద॥

సరసి జా.క్షి.నే.లు కొ.. । రా .... । సార్వ భౌ ... మ॥

**చతురశ్ర రూపకములో :**
ససససదప ॥ గదప గగరి ॥ సా ;; ॥ పాపా పగపద ॥
సరసి జా క్షి ॥ నే -లు కొ..॥ రా... ॥ సార్వ భౌ--మ ॥

**మోహనరాగములో ప్రసిద్ధ రచనలు:**

గీతము : వరవీణా : రూపకము
వర్ణము : నిన్నుకోరి : ఆదితాళము
వర్ణము : సరసిజాక్ష - అట తాళము
} అభ్యాసగానము

**కృతులు**

నసుపాలింప
భవనుత
మోహనరామా
ఎవరురా
దయరానీదయరానీ
ఎందుకోబాగాతెలియదు
రామానిన్నెనమ్మిన
వేదవాక్యమనిఎంచిరి
} త్యాగరాజస్వామి

జయమంగళం, నిత్యశుభమంగళం
కాదంబరి, కాపాలి - దీక్షితార్
పెద్దదేవుడవని - మైసూరు సదాశివరావు
మరువకు - గర్భపురి
నెనరుంచిరా - కనిగిరిరావు
పరిపాహిమామ్ - స్వాతి తిరునాళ్
నారాయణ - పాపనాశన్‌శివన్
ఏన్‌పళ్ళికుండిరయ్య - అరుణాచలకవిరాయ
రారారాజీవలోచన - మైసూరువాసుదేవాచార్
కండుకండు (భజన) పురందరదాసు

*Classical Music records :*

**ప్రసిద్ధ కళాకారుల మోహనరాగ కృతులు (రికార్డ్సు)**

1. Smt.M.S.Subbalakshmi: నసుపాలింప (త్యాగయ్య) (గాత్రం) గిరిధరగోపాల ( మీరాభజన్) (గాత్రం)
2. Smt. M.L. Vasantakumari :- నను పాలింప (గాత్రము)
3. Sri Maharajapuram Santanam : నను పాలింప (గాత్రము) మోహనరామా
4. Sri K.V.Narayana swamy : రాగం తానం పల్లవి (మోహన)
5. G.N.Balasubramanyam : సదాపాలయ
6. Sri D.K.Jayaraman : కపాలీకరుణనిలయై
7. Dr.T.M.Krishnan : ఏ పళ్ళు కొండిరయ్య
8. Dr. Lalgudi Jayaraman : భవనుత (violin)
9. Dr. M.S.GopalaKrishnan : భవనుత (violin)
10. Dr. N. Ramani : నసుపాలింప (Flute)
11. Sri Seshak Subramanyam : ఎవరురా నినువినా (Flute)
12. Aruna Sairam - మోహనరామా
13. Smt Nitya Mahadevan- మోహనరామా
14. Smt Sudha Raghunadhan - రారా రాజీవలోచన
15. Smt Gayatri and Smt Ranjani - కపాలీ
16. Kumaresh Jayanti Kumaresh - రామానిన్నెనమ్మినా
17. Smt Gayathri Venkata Raghavan - పరిపాహిమామ్
18. Sri Jesudas : Swagatam Krishna : గురువాయురప్పన్ ఆలయ సాంప్రదాయ కీర్తన
19. ఘనశ్యామసుందరా : ( మరాఠి భజన. ఆలయములో సుప్రభాత కీర్తన)
20. South Meets North (Classical Music)
Dr. Lalgudi Jayaram (violin) Mohanam)
ustad Amjad AliKhan (Sarod) (Bhupali)
} జుగల్‌బంది

**మోహనరాగములో అనేక సినిమా పాటలు స్వరకల్పన చేయబడ్డాయి.**

1. లాహిరి లాహిరి లాహిరిలో ఓహోజగమే ఊగెనుగా (మాయాబజార్) ఘంటశాల -లీల)
2. మోహనరాగ మహామూర్తిమంత మాయే (పాండవ వనవాసము - సుశీల)
3. ఘనాఘనాసుందరా కరుణారసమందిరా (ఘంటశాల - భక్తతుకారాం)
4. చందన చర్చిత నీలకళేబర (అష్టపది - సుశీల-తెనాలిరామకృష్ణ)
5. ఈనాటి యీ హాయి కల కాదోయి - (సుశీల - ఘంటశాల)
6. తెలిసికొనవె చెల్లి (మిస్సమ్మ)
7. శివశివ శంకర భక్తవశంకర - (భక్తకన్నప్ప - రామకృష్ణ)
8. నీవు రావు నిదుర రాదు
9. పలికినది - పిలిచినది పరవశమై
10. నను పాలింపగ నడచి వచ్చితివా మొరలాలింపగ (ఘంటశాల - బుద్ధిమంతుడు)

Bhupaali Raga : **హిందీ సినిమా పాటలు :**

1. కాంచిరె కాంచిరె, ప్రీత్ మెరా కాంచి.
2. సయెనారా, సయెనారా, వాద్ నిభావూంగి, సయెనారా,.....
3. దిల్ దీవానా, బిన్ సజనాకే, మానేనా...
4. ధేఖ ఏక్ క్యాబ్‌తో, ఏ శిల్ శిల్ హు యే
5. హమ్, తుమ్‌సే, కు ఛ న కహ పాయే
6. దిల్ హమ్ హమ్ కరే ఘబరాయే
7. జ్యోతి కలశ్ ఝలకే
8. చందాహైతు మేరా సూరజ్ హైతు
9. సావరే రంగరాం జిరాణా, బాంధ గుంగురూ

ఓతో హరికీ ఆంగనేమేనాచె ( మీరాభజన్)

10. మై జహాహు మై కహి హు ఎదిల్ తుమ్ హరేసాథ్
11. నిన్నుకోరి (ఇలయరాజా - ఘర్షణ) (అగ్ని నక్షత్రం) (తమిళ్)

# హిందుస్థానీ సంగీతంలోని కొన్ని తంత్రీ వాద్యములు

క్రిందటి సంచికలోని మనం మీరజ్ తాన్‌పురా, తబలా వాద్యాల గూర్చి కొన్ని విషయాలను చెప్పుకున్నాం కదా! ఈనాడు సుప్రసిద్ధ హిందూస్థానీ వాద్యాలుగా మనం తరచుగా వినే 'సితార్', 'సారంగి', 'సరోద్' ల గూర్చి ముచ్చటిద్దాం.

**సితార్ :-**

- అత్యంత మనోహరమైన, మధురమైన సునాద సమ్మిళితమైన వాద్యం 'సితార్'
- 'త్రితంత్రి వీణ'ను ఆధారంగా చేసుకుని సుప్రసిద్ధ'అమీర్‌ఖుస్రో' సితార్ వాద్యాన్ని రూపొందించారని చరిత్ర.
- అమీర్‌ఖుస్రో పార్శీ వారు కాబట్టి త్రితంత్రివీణ ను 'సాహీతార్' అని పిలిచేవారు. తాను తయారు చేసిన వాద్యానికి ఏడు తీగలున్నాయి కాబట్టి 'సాత్‌తార్' గా పేరు వచ్చింది. సాత్‌తార్ క్రమేపి 'సితార్' గా ప్రచారంలోకి వచ్చింది.
- సితార్ వాద్యాలను మీరజ్, కలకత్తా ప్రాంతాలలో తయారు చేస్తారు.
- సితార్ వాద్యంలో ప్రధానంగా 7 తీగలు, పదకొండుగాని పదమూడు గాని తరఫ్‌తార్ తీగలుంటాయి.
- సితార్‌లో దండి టేకు, తుని కర్రతో, సొరకాయ బుఱ్ఱతో కడవను తయారు చేస్తారు.
- సితార్ వాద్యంలో వీణలో వలె స్థిరముగా అచలములు (కదలనివి) గా వున్న మెట్లు వుండవు. వాయించే రాగాన్ని బట్టి స్వరస్థానాలు ఎంచుకునే కదిలే మెట్లు వుంటాయి.
- సితార్ వాద్యం హిందూస్థానీ శాస్త్రీయ సంగీత కచ్చేరీలతో బాటు లలిత శాస్త్రీయ సినిమా సంగీతంలో కూడ వినియోగిస్తారు.
- సితార్‌లలో రకాలను 'చల్, ఠాఠ్, సాదా' లుగ పిలుస్తారు.
- హిందుస్థానీ సంగీతంలో గాత్ర సంగీతానికి, వాద్య సంగీతానికి కాన్సెప్ట్ వేరుగ వుంటాయి.
- సితార్‌లో ఆలాప్ (రాగం) తబలా వాద్యం, యొక్క సహకారం లేకుండా రచనకు ముందుగా వాయించడం జరుగుతుంది.
- తానాన్ని పోలిన 'జోడ్‌ఝాలా' తర్వాత విలంబిత్, దృత్‌గత్‌లను వాయిస్తారు.
- ఇది సోలో వాద్యముగ శాస్త్రీయ సంగీత రంగంలో ఉన్నది.

సితార్ వాదకులలో పండిత్ విలాయత్‌ఖాన్, పండిత్ రవిశంకర్, ఉస్తాద్ అంజాద్ ఆలీఖాన్ మొదలగువారు జగత్ప్రసిద్ధులు.

**సారంగి :-** అతి ప్రాచీనకాలం నుండి హిందూస్థానీ శాస్త్రీయ సంగీతంలో వున్న వాద్యము 'సారంగి'

- ఈ తంత్రీ వాద్యాన్ని కమానుతో వాయిస్తారు.
- సారంగి ప్రధానంగా ప్రక్క వాద్యముగ ఉన్నది.
- ఐతే సారంగి సోలో కచ్చేరీలు కూడా జరుగుతాయి.
- ప్రాచీన కాలంలో గాత్ర విద్వాంసులు సారంగి వాద్యాన్ని సహకార వాద్యంగా వినియోగించేవారు. ఐతే నేడు హార్మోనియం ఎక్కువగా ప్రక్క వాద్యంగా వుండడం గమనార్హం.
- తనదైన ప్రత్యేకమైన నాదాన్ని, గంభీరమైన, కరుణరసపూరితమైన నాదం కలిగి వుండడం ఈ వాద్య లక్షణం.
- మెట్లులేక కమానుతో వాయించబడే తంత్రీ వాద్యం సారంగి.

**సరోద్ :-**

- మెట్లులేని మరొక ప్రసిద్ధమైన తంత్రీ వాద్యం సరోద్.
- సితార్ వాద్యంలో వాయించే అంశాలు సరోద్‌లో కూడా వాయించబడతాయి.
- హిందూస్థానీ శాస్త్రీయ సంగీతం, లలిత శాస్త్రీయ, లలిత, సినిమా సంగీతాలలో ఈ వాద్యం వినియోగించబడుతోంది.
- ఆఫ్ఘనిస్తాన్‌కు చెందిన 'రబాబ్' వాద్యంనుండి 'సరోద్' ఆవిర్భవించినదని చరిత్రకారుల అభిప్రాయం.సరోద్ వాద్య మహావిద్వాంసులైన 'అంజాద్ ఆలీఖాన్' తిరువయ్యార్‌లో శ్రీ త్యాగరాజస్వామి వారి ఆరాధనలో సరోద్‌పై త్యాగరాజస్వామి వారి కృతులను వాయించి ధన్యులయ్యారు.

**(వచ్చే సంచికలో మరికొన్ని అంశాలు)**

**- ఆచార్య ద్వారం లక్ష్మి, సెల్-9290457296.**

# సంగీత సభల కార్యకలాపములు - 'విహారి'

## శ్రీత్యాగరాజ సాంస్కృతిక సంఘము-గుంటూరు

తేదీ 08-02-2020 శనివారం సా॥గం॥ 6.30 లకు స్థానిక లక్ష్మీపురమందలి త్యాగరాజస్వామి కళావేదిక యందు గోటు వాద్య కచ్చేరీ శ్రవణానందంగా జరిగినది.

శ్రీ అల్లం దుర్గాప్రసాద్ - (చెన్నై) గోటు వాద్యం - శ్రీ వి.వి.శ్రీనివాసరావు (చెన్నై) వయోలిన్, శ్రీ యన్,ఎస్.కళ్యాణరామన్ (చెన్నై) మృదంగం- శ్రీ హెచ్.ప్రసన్న - (చెన్నై) ఘటం.

అభోగిరాగ ఆదితాళవర్ణంతో కచ్చేరి ప్రారంభమైనది. గౌళరాగంలో ప్రణమామ్యహం, ఎందరో మహానుభావులను, శోభిల్లు సప్తస్వర - త్యాగరాజు రచనలు, హన - రామాయిక నన్ను, లతాంగి - మరివేరె - పట్నం సుబ్రహ్మణ్య రచనలు, సంక్షిప్త రాగాలాపన - స్వరకల్పనలతో - చక్కని సునాదం - శాస్త్ర సంప్రదాయం వాయించి - చారుకేశి రాగాన్ని ప్రధానాంశంగా తీసికొన్నారు. కంపిత - జారు గమకములతో కర్ణాటక హిందుస్థానీ ఛాయలు వివరించి చూపుతూ విస్తరించిన రాగాలాపన, స్వరకల్పనలతో - స్వాతి తిరునాళ్ రచన - కృపయాపాలయ శౌరే - కృతిని వాయించి, శ్రోతల కరతాళ ధ్వనులందుకొన్నారు. శ్రీ శ్రీనివాసరావుగారు వయోలిన్‌పై సమర్థవంతమైన సహకారం అందించగా తని ఆర్తనంలో శ్రీ కళ్యాణరామన్ గారి మృదంగం - శ్రీ ప్రసన్నగారి ఘటవాద్య లయగతులతో కచ్చేరి రంజకంగా సాగింది. చివరగా అన్నమయ్య కీర్తనలు, మంగళంతో సునాదంగా కచ్చేరి ముగిసినది. కార్యక్రమ నిర్వహణ : శ్రీ నేతి విశ్వేశ్వరరావు

-రామలక్ష్మి వేమూరి

## శ్రీభారతిగానసభ 33వ వార్షికోత్సవం

అమలాపురం శ్రీభారతిగానసభ 33 వ వార్షికోత్సవ సభ రసరంజకంగా సాగినది. ఎస్.ఎస్.నాయుడు లే అవుట్ లా సభ వ్యవస్థాపకుడు ప్రధాన కార్యదర్శి రేకపల్లి శ్రీనివాసమూర్తి ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో అనేకమంది సంగీత అభిమానులు పాల్గొన్నారు. శ్రీమతి పేరి లలిత జ్యోతిప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమములో శ్రీమతి గొల్లకోట నాగకమల, శ్రీమతి రేకపల్లి మహాలక్ష్మి, గంటి దత్తాత్రేయశర్మ, ఎఱ్ఱమిల్లి పాండురంగారావు, శ్రీ ఎల్లాప్రగడ పరమహంసలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సామర్లకోటకు చెందిన బందరు వీరబాబు క్లారినెట్ కచేరీ వీనుల విందుగా జరిగినది. మహేంద్రవాడ నరసింహమూర్తి (బుజ్జిబాబు) వాయులీనంపైన, అనపిండి అనిల్‌కుమార్ మృదంగంపైన ప్రతిభావంతంగా సహకరించినారు. ఆద్యంతం రక్తికట్టిన ఈ సంగీత కచేరీలో నవరాగమాలిక వర్ణం, వినాయక, మరుగేలరా; జింగ్లారాగంలో అనాథుడుగాను, శ్రీరాగంలో ఎందరో మహానుభావులు, హంసనాదం రాగంలో బంటురీతి, అభేరిరాగంలో నగుమోము, కీరవాణి రాగంలో అంబవాణి సింధుభైరవి రాగంలో వెంకటాచల నిలయం, బేహాగ్ రాగంలో నారాయణతే నమో నమో ఆహూతుల మెప్పును పొందినవి. ఎఱ్ఱమిల్లి పాండురంగారావు, పేరిలక్ష్మి నరసింహం, చల్లా బిందు మాధవరావు కళాకారులను శాలువాలతో సత్కరించారు. డా॥పోచన పెద్ది కామసత్యనారాయణ, ఎన్నో దశాబ్దాలుగా సంగీత, సాహిత్య సభలను నిర్వహిస్తూ కళారంగానికి రేకపల్లి చేస్తున్న అవి శ్రాంతకృషిని అభినందిస్తూ ప్రసంగించారు. ఇంకా ఈ సభలో శ్రీ పుత్సా కృష్ణకామేశ్వర్, వంగవేటి గురు నాదరాజు , షాహిరా, షకీలా సోదరీమణులు, మొదలగు వారు పాల్గొన్నారు. సంగీత, సాహిత్యాల విశిష్టత గురించి వాటిని మోక్షమార్గంగా తీసుకొని లోకానికి మార్గదర్శకులైన అన్నమయ్య, శ్రీరామదాసు, శ్రీ త్యాగయ్య మొదలైన వాగ్గేయకారుల గురించి, వారందించిన సాహిత్యం గురించి, తెలిపిన భక్తి జ్ఞానవైరాగ్యాల గురించి, కోనసీమకు చెందిన ప్రసిద్ధ వాగ్గేయకారులు డా॥ మంగళంపల్లి బాలమురళీకృష్ణ, శ్రీ ప్రయాగ రంగదాసు, శ్రీ కొచ్చర్లకోట రామరాజు శ్రీపారుపూడి చలమయ్య శాస్త్రి గారల సంగీత సాహిత్య సేవల గురించి ఇంకా జగన్నాధ పండిత రాయల గురించి రేకపల్లి వివరించి ఆహుతుల మన్ననలు పొందారు. ప్రసాద వితరణతో సభ ముగిసింది.

## శ్రీ త్యాగరాజ సాంస్కృతిక సంఘము - గుంటూరు

స్థానిక లక్ష్మీపురమందలి శ్రీ త్యాగరాజస్వామి కళావేదిక యందు శనివారం తేది 29.2.2020 సా గం॥6.30 లకు "వీణకచ్చేరి" జరిగినది. డా॥భమిడిపాటి కనకదుర్గాప్రసాద్ (విశాఖపట్నం) వీణ, శ్రీ కె.సద్గురుచరణ్ - (విజయవాడ) మృదంగం శ్రీ సరస్వతుల హనుమంతరావు (తాడేపల్లిగూడెం) ఘటం

నాటకురంజిరాగ ఆది తాళ వర్ణముతో కచ్చేరి ప్రారంభమైనది. మోహన... సిద్ధి వినాయకం, త్యాగరాజ రచన - 'నాదలోలుడై' - కళ్యాణవసంతం, హంస నాదం - "బంటురీతి", నళినకాంతిరాగం - మనవియాలకించ రాదటే, సంప్రదాయ రాగాలాపన స్వరకల్పనలు రంజకంగా వాయించేరు. ప్రధానంగా కీరవాణిలో విస్తృతమైన రాగాలాపాన - 'గౌళ-రీతిగౌళ - కేదారగౌళరాగము రాగమాలికా తాళం - విజయనగర వీణా సంప్రదాయప్రత్యేకతలతో త్యాగరాజు రచన "ఆడమోడి గలదే" గతిభేద నెరవు స్వరకల్పనలు - సుశ్రావ్య రంజకంగా సాగింది. శ్రీ సద్గురు చరణ్ మృదంగం - శ్రీ హనుమంతరావుగారు ఘటంతో వీణావాదనకు అత్యంత అనుకూల సహకారం అందించగా తని వాద్యలయగతులతో రసిక జన సభారంజకంగా కచ్చేరీ భాసిల్లినది.

శ్రీ ప్రసాద్ మైసూరు వీణా సంప్రదాయకంగా కూడా వాయించుట ప్రత్యేకత. తదనంతరం - పురందరదాసు - 'జగనోద్ధారణ'- మంగళంతో వీణా కచ్చేరీ సుశ్రావ్యంగా ముగిసినది.కార్యక్రమ నిర్వహణ-శ్రీ నేతివిశ్వేశ్వరరావు (కార్యదర్శి),శ్రీ యస్.గిరిజాశంకర్ (సహ కార్యదర్శి) **-రామలక్ష్మి వేమూరి**

## శ్రీ చంద్రశేఖరేన్ద్ర సంగీత ఎడ్యుకేషనల్ సొసైటి, హైదరాబాద్

నిర్వహణలో 19-2-2020 నుండి 23-2-2020 వరకు ఐదురోజులు పాటు సికింద్రాబాద్ కీస్ హైస్కూల్ ప్రాంగణంలో 21వ వార్షిక సంగీత మహోత్సవాలు, సద్గురు త్యాగరాజుస్వామి ఆరాధన ఉత్సవం ఘనంగా జరిగాయి. కార్యనిర్వాహకులు శ్రీ ఎస్.చంద్రశేఖర్ దంపతులు కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు.

19న సాయంకాలం 6.30కు శ్రీ పి.వి.వి.ఎస్.ఎస్.రవి ప్రసాద్ వారిచే జ్యోతిప్రజ్వలన జరిగింది. ముఖ్య అతిథిగా శ్రీ గోపాలకృష్ణ కళానిధి-న్యాయవాది గారువిచ్చేశారు. ముఖ్య అతిథులు సభానిర్వహణ చేస్తున్న శ్రీ చంద్రశేఖర్ నిర్వహణకు ప్రశంసించారు. తదుపరి ఉదయలూర్ శ్రీ కల్యాణ రామన్ భాగవతార్ బృందం వారి 'నామసంకీర్తన' కార్యక్రమం జరిగింది.

20వ తారీఖున హైద్రాబాద్ సోదరులు డి.రాఘవాచారి - డి.శేషాచారి గారల గాత్రయుగళం సంప్రదాయబద్ధంగా సాగి అలరించింది.శ్రీ.కె.వి.కృష్ణపైలన్‌పై, శ్రీ కె.రమేష్ మృదంగంపై, శ్రీ కె.శ్యామకుమార్ - కంజిరపై సహకరించారు.

ఎన్.ఎమ్.డి.సి జనరల్ మేనేజర్ శ్రీ ఎ.ఎస్.పార్థసారథి ముఖ్య అతిథిగా విచ్చేశారు.

21న ఆకాశవాణి డిప్యూటి డైరక్టర్ జనరల్ శ్రీమతి ఎమ్.శైలజాసుమన్ ముఖ్యఅతిథిగా విచ్చేసి దీపప్రజ్వలన చేయగా ప్రియసోదరీమణులు శ్రీమతులు షణ్ముఖప్రియ, హరిప్రియ గాత్రయుగళం సంప్రదాయబద్ధంగా మనోరంజకంగా సాగింది.

22న త్రిచూర్ సోదరులు శ్రీకృష్ణమోహన్ - రామ్‌కుమార్ మోహన్ గాత్రయుగళం చురుకుగా సాగింది. సాయిరక్షిత్ వైలన్‌పై త్రిచూర్ ఆర్.మోహన్ మృదంగంపై, కొవై సురేష్ ఘటంపై సహకరించారు. శ్రీ జె.ఎస్.చంద్రశేఖర్ కస్టమ్స్ ప్రిన్సిపల్ కమీషనర్ - ముఖ్య అతిథిగా విచ్చేసి దీప ప్రజ్వలన చేశారు.

చివరి రోజైన 23న ఉదయం 7-30 కు ఆర్. సుబ్రహ్మణ్యన్ బృందం నాదస్వర గానంతో కార్యక్రమం ప్రారంభమైంది. ఎస్.బి.ఆర్. ప్రభుత్వ సంగీత పాఠశాల మృదంగం లెక్చరర్ సిరిపల్లి శ్రీ నాగేశ్వరరావు శిష్యబృందం 'మృదంగ లయ విన్యాసం' అనంతరం స్థానిక సంగీత విద్వాంసులు తదితరులు శ్రీమల్లాది సూరిబాబు-మల్లాది సోదరులు శ్రీరాంప్రసాద్ -రవికుమార్, నైవేలీ ఆర్.సంతానగోపాలన్, డా॥ఎస్.కె. వెంకటాచారి, వాసా గోపీనాధరావు,పి.వి.సుబ్బారావు, డా॥ఉమాదేవి, సుందరీజానకిరామన్ వంటి వారల భాగస్వామ్యంతో పంచరత్న కీర్తనల గోష్టి గానం జరిగింది. శ్రీ కె.రాజగోపాలన్ ముఖ్య అతిధిగా జ్యోతి ప్రజ్వలన చేశారు. ఉ॥ 11 గం॥లకు శ్రీ మల్లాది సూరిబాబు గాత్ర కచేరికి బి.ఎస్.నారాయణన్ వైలన్, టి.పి.బాలసుబ్రహ్మణ్యన్ మృదంగంపై సహకరించారు. తదుపరి సమారాధన జరిగింది.

సాయంత్రం 5 గంటలకు త్యాగరాజ ఉత్సవ సంప్రదాయ కీర్తనలను శ్రీ ఎస్.చంద్రశేఖర్ శిష్యబృందం చక్కని సంపుటీకరణతో గానం చేసారు. 6.30కు శ్రీ నైవేలీ ఆర్.సంతానగోపాలన్ గాత్ర కచేరికి శ్రీ కోమండూరి వెంకటకృష్ణ వైలన్‌పై, శ్రీ పి.జయభాస్కర్ మృదంగంపై, శ్రీనేమాని సోమయాజులు ఘటంపై సహకరించారు. శ్రీ వి.రమేష్, ఎస్.బి.ఐ జనరల్ మేనేజర్ ముఖ్య అతిథిగా విచ్చేసారు.

## నాదసుధ - కాకినాడ

సంస్థ 20వ వార్షికోత్సవం మరియు 'నాదబ్రహ్మ' త్యాగరాజస్వామి ఆరాధన - శ్యామశాస్త్రి ఆరాధనోత్సవములు కాకినాడలో 21,22 ఫిబ్రవరి తేదీలలో రిజర్వుపోలీస్ కోదండ రామస్వామి ఆలయప్రాంగణంలో జరిగాయి.

21న జరిగిన శ్యామశాస్త్రి ఆరాధనలో శ్రీమతి మండ విజయకుమారి గారి శిష్యులు యదుకుల కాంభోజి స్వరజతిని ముందుగా గానం చేసి కార్యక్రమం ప్రారంభించగా శ్రీమతి చావలి సూర్యకుమారి వారి శిష్యురాలు కుమారి ధూళిపాల వైష్ణవి భైరవస్వరజతిని, శ్రీమతి డి. అరుణ గారి శిష్యులు తోడి స్వరజతిని, శ్రీ విష్ణుభట్ల శ్రీరామచంద్రమూర్తి గారి శిష్యులు, శ్రీమతి ప్రభల రాజేశ్వరి - వారి శిష్యులు, బాలభవన్ విద్యార్థి బృందం విష్ణుభట్ల శ్రీరామచంద్రమూర్తి నిర్వహణలో శ్యామశాస్త్రి కృతులు గానం చేశారు. కాకినాడలోని పలువురు సంగీత ప్రియులు ఇందు పాల్గొన్నారు. 22-2-2020 శనివారం హైద్రాబాద్‌కు చెందిన శ్రీనాగరాజన్ రామమూర్తి గానం ప్రతిభావంతంగా సాగింది. ప్రక్క వాయిద్య సహకారం పట్టుగా వుండి కచేరీ నిండుతనాన్ని పొందింది. ఆర్.దినకర్ గారు వైలన్‌పై శ్రీ.జి.రామచంద్రన్ - మృదంగంపై చక్కని సహకారం అందించారు. 'సాధించెనే' పంచరత్న కృతితో గంభీరంగా కచేరీ ప్రారంభించారు. నాద తనుమనిశం - స్వరకల్పనతో వినిపించి, ఏ రాముని నమ్మితినో, ద్విజావంతిలో అఖిలాండేశ్వరి, విస్తార రాగాలాపన స్వర కల్పనలతో జ్ఞానమొసగ రాద అంశం, ఏకామ్రేశ్వీం, తనయుని బ్రోవ భైరవ రాగకృతి ప్రధానాంశంగా చక్కని మనోధర్మం ప్రదర్శించి తన బాణిని చూపారు. సారమైన మాటలెంతో, మహాదేవ శివశంభో, గోవర్ధనగిరిధార, లాలి యూగవె నా పాలిదైవమా అంశాలు అలరించాయి. నాధసుధ నిర్వాహకులు శ్రీ కె. విశ్వనాధం, శ్రీమతి మండ విజయకుమారి సభ నిర్వహించగా శ్రీ కె.ఎన్.వేణునాధం కళాకారులను పరిచయం చేసారు. గానకళ సంపాదకులు మునుగంటి వెంకట్రావు కళాకారులను సభతరపున సత్కరించారు.

## సంగీత క్షీరసాగరం - హైద్రాబాద్

471వ కార్యక్రమంగా సద్గురువు ఉప్పలపాటి అంకయ్యగారి సంస్మరణగా 8-2-2020న సప్తపర్ణిలో శ్రీమతి మల్లాది నాగలక్ష్మి కుమారి సింధు రాగేశ్వరి గాత్రయుగళ కచేరి జరిగింది. కుమారి ఎస్.వి.పి.జి శివాని వైలన్‌పైన, చి॥ మల్లాది శివానందయశస్వి మృదంగం పైన చక్కని సహకారం అందించారు. సరసుడా - సావేరి వర్ణంలో రంజకంగా సభాకార్యక్రమం ప్రారంభమైంది. హంసధ్వనిలో వినాయకా నిను వినా; ఎంతరానీ; కామాక్షి; ఎంతవేడుకొందు; లలితే శ్రీప్రవృద్ధే భైరవిరాగ అంశం; ఓగిరాల వారి రచన శ్రీ గాయత్రీదేవి; సింధుభైరవిలో దేవదేవం; నీ వొక్కడవే; ముత్యాల చవికలో, రారా! నావెన్నముద్ద తదితర అంశాలతో కచేరీ జయప్రదంగా ముగిసింది. కార్యనిర్వాహకులు ఓరుగంటి ఆనందమోహన్‌గారు స్వాగతం పలికి వందన సమర్పణ చేశారు.

******

సంగీత క్షీరసాగరం వారి 470వ కార్యక్రమంగా 7-2-2020న శ్రీమల్లాజ్యోతుల శ్రీకాంత్ గాత్రకచేరి బంజారాహిల్స్ - హైద్రాబాద్ - సప్తపర్ణిలో జరిగింది. హంసధ్వని రాగ అంశం 'అభీష్టవరద' తో ప్రారంభించి - సూర్యమూర్తే; నగుమోము; రామా నీ యెడ ఉపప్రధాన అంశంగా; వినిపించి అలరించారు. వైలన్ పై శ్రీమతి పావనీ శ్రీకాంత్, మృదంగంపై శ్యామకృష్ణ మల్లా జోశ్యుల, మృదంగం-కంజిరపై శివతేజ కృష్ణ మల్లాజోశ్యుల సహకరించారు.

## సంగీత సన్మండలి - విజయవాడ

వారి రజతోత్సవం - సద్గురు శ్రీ త్యాగరాజస్వామి వారి ఆరాధనా సంగీతోత్సవము 9-1-2020 నుండి 19-1-2020 వరకు విజయవాడ శ్రీమతి గోకరాజు లైలా గంగరాజు కళావేదికపై జరిగాయి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సృజనాత్మక మరియు సంస్కృతి సమితి వారు సౌజన్యం అందించారు..

ఈ కార్యక్రమంలో సమర్పించిన పంచరత్న కృతుల బృందగానాన్ని ఆకాశవాణి తెలుగు కేంద్రాలు ప్రత్యక్ష ప్రసారం చేసినవి. 9న టి. ప్రకాష్, టి.బాలమురళీకృష్ణ బృందం నాదస్వర మంగళగానంతో ప్రారంభమయి ఉత్సవ ప్రారంభం జరిగింది. రాత్రి 7 గం॥లకు హైదరాబాదు సోదరులు డి. రాఘవాచారి, డి.శేషాచారి గార్ల గాత్ర సభ ప్రతిభావంతంగా సాగింది. బి.దుర్గాభవాని, కోటిపల్లి రమేష్, యం. హరిబాబు(ఘటం) సహకారాలు అందించారు.

10న ఉదయం 9గం॥ల నుండి కార్యక్రమాలు ప్రారంభం కాగా వర్ధిష్ణు కళాకారులు 30 ని॥ల సేపు తమ ప్రతిభా ప్రదర్శన చేశారు. ఒకొక్కరుగా 12 గం॥లకు శ్రీ యస్.హనుమంతరావు ఘట వాద్య తరంగిణి కార్యక్రమం కుమారి శివాని- కె.అనిల్ కుమార్ వైలన్ మృదంగ సహకారాలతో జరిగింది. 10న శ్రీ పారుపల్లి రామకృష్ణయ్య పంతులు సంగీత విద్యాలయం విద్యార్థులు తమ ప్రతిభా ప్రదర్శన చేయగా (సాయంత్రం 5 గం॥లనుండి) రాత్రి 8 గం7॥లకు కుమారి జయప్రద రామమూర్తి హైద్రాబాద్ వేణుగాన కచేరీ జరిగింది. రాత్రి 8.30 గం॥లకు రాజమండ్రి కి చెందిన శ్రీమతి సి.హెచ్.తులసీ విశ్వనాథ్ - నీరజ గాత్రయుగళ కచేరికి పి.నందకుమార్, కల్లూరి శ్రీనివాస్ సహకారాలు అందించారు.

11న ఉదయం 9 గం॥ల నుండి 12 గం॥ల వరకు తిరిగి సాయంత్రం 5 గం॥ల నుండి రాత్రి 9.30 వరకు కార్యక్రమాలు జరిగాయి. నూజివీడు IIIT విద్యార్థులు బృందగానం చోటు చేసుకుంది. రాత్రి డా॥కె లహరి హైద్రాబాద్ గాత్రం ఏర్పాటు చేయబడింది. 8.30గం॥లకు హేమాద్రి చంద్రకాంత్ వైలన్ పై కె.సద్గురుచరణ్ మృదంగంపై సహకరించగా శ్రీ అన్నవరపు రామస్వామి వయోలిన్ సోలో కచేరి జరిగింది. 12 ఆదివారం ఉ॥9గం॥ల నుండి 12.30 వరకు తిరిగి సాయంత్రం 5గం॥ల నుండి రాత్రి 9.30 వరకు కార్యక్రమాలు జరిగాయి.

ఘంటసాల వెంకటేశ్వరరావు ప్రభుత్వ సంగీత నృత్యకళాశాల విద్యార్థుల బృందగానంతో కార్యక్రమాలు ప్రారంభం అయ్యాయి. వర్ధిష్ణుల కచేరీల అనంతరం 8 గం॥లకు డా॥కె. సరస్వతీ విద్యార్థి గానం చేశారు. అనంతరం అయ్యగారి సత్యప్రసాద్ - అయ్యగారి రాజ్యలక్ష్మిగారల వీణావాదనానికి ఆర్. సుధాకర్ మృదంగ సహకారం అందించారు. 13న తిరిగి ఉదయం 9 గం॥ల నుండి సంగీత కార్యక్రమాలలో శ్రీమతి అండవిల్లి శారదవీణ కచేరీతో ప్రారంభమైంది. సాయంత్రం 5 గం॥లకు చి॥లు పారుపల్లి ఇభానన్, చావలి అజయ్‌కృష్ణమూర్తి, కె.సుబ్రహ్మణ్యం- సి.హెచ్ సూర్య మృదంగ లయ విన్యాసం అనంతరం గుంటూరు శ్రీ గాయత్రి సంగీత సన్మండలి కార్యదర్శిని శ్రీమతి య.వై.శేషురాణి గానం చేశారు. ఈ వరుసలో శ్రీమతి మల్లాదిస్వాతి, ఎ.జయలక్ష్మి శ్యామసుందరం (వీణ) ఐ.శ్వేతాప్రసాద్ గాత్రం శ్రీమల్లాది సూరిబాబు గాత్ర కచేరీలు చోటు చేసుకున్నాయి. 14 ఉ॥ శివవెంకట విశ్వనాథ్ గాత్ర కచేరీలో ప్రారంభమయి శ్రీ కె.వి.బ్రహ్మానందం, చారుమతి పల్లవి, మోదుమూడి అంజనాసుధాకర్, అయ్యగారి శ్యామసుందరం (వీణ) తోరాత్రి 9.30 కు కచేరీలు ముగిసాయి.

15న ఉదయం 8 గం॥లకు నగర సంకీర్తన, శ్రీ త్యాగరాజ ఆంజనేయస్వామి వారల విగ్రహాలతో ఊరేగింపు ఉత్సవంలో కళాకారులందరూ పాల్గొన్నారు. శ్రీ సుబ్రహ్మణ్య మహతీ సంగీత విద్యాపీఠం విద్యార్థుల కార్యక్రమంతో ఉదయం కార్యక్రమాలు ప్రారంభం అయ్యాయి. ఉ॥ 11.30కు ములుకుట్ల బ్రహ్మానంద శాస్త్రిగారిచే "రామభక్తి సామ్రాజ్యం" అంశంపై ప్రసంగం ఏర్పాటయింది. సాయంకాలం కార్యక్రమాలలో కుమారి పి.శ్రీహంసిని, మోదుమూడి శ్రుతిరంజని, డి.వి.మోహనకృష్ణ గాత్ర కార్యక్రమాలు శ్రీమతి జయంతి సావిత్రి గారిచే "త్యాగరాజవైభవం" హరికథా కార్యక్రమాలు జరిగాయి.

16న ఉ॥ 9 గం॥లకు అమృత లీల గాత్రంతో ప్రారంభమయి వర్ధిష్ణు కళాకారుల కచేరీలు జరిగాయి. ఇందు పెద్దిరాజు సాయిచరణ్ రాజు – పెద్దిరాజు సాయిశ్రుతి (పుట్టపర్తి) శ్రీమతి పి.గాయత్రీ గౌరీనాథ్, శ్రీమతులు విష్ణుభట్ల సరస్వతి – కృష్ణవేణి, శ్రీయుతులు మల్లాది శ్రీరామప్రసాద్ – శ్రీ రవికుమార్ గారల కచేరీలు జరిగాయి.

17న ఉదయం 9 గం॥లకు మొదలై రాత్రి 9.30 గం॥లకు ముగిసాయి. బుర్రానీలకంఠశాస్త్రి, కాటమూరి మీనాకళ్యాణ్ రామన్, కె.యస్.గోవిందరాజన్, పోపూరి గౌరీనాథ్, హైద్రాబాద్ సోదరీమణులు లలిత హరిప్రియల కచేరీలు ఏర్పాటయినాయి.

18న IIIT శ్రీకాకుళం విద్యార్థులు; కుందుర్తి శ్రీనివాసమూర్తి, యం. ఆముక్తమాల్యద, మోహన వంశీ, ఘంటశాల వెంకటేశ్వరరావు ప్రభుత్వ సంగీత నృత్యకళాశాల విద్యార్థులుచే వీణావాదనం, శ్రీమతి అచలా శంకరనాథ్ వీణ, డి.మృదురవళి గాత్రం, ధూళిపాల వాసవి గాత్రం, మోదుమూడి సుధాకర్ గాత్రం చోటు చేసుకున్నాయి.

19న ఉ॥ 9గం॥లకు పంచరత్న కృతుల గోష్ఠిగానం ఆకాశవాణి కేంద్రాలచే ప్రత్యక్ష ప్రసారం అయింది. 10.30 గం॥లకు బి.వి. విద్యాసాగర్ కచేరీతో కార్యక్రమాలు ప్రారంభమయి కుమారి బి.హర్షిత, అభిషేక్ కార్తీక్ (సిడ్నీ) శ్రీమతి కరి యామిని, (శ్రీకాకుళం) , పోపూరి శ్యామసుందర్ (గుడివాడ), డా॥టి.కె.సరోజ డా॥టి.కె.ఎల్.సుజాత గాత్రయుగళం, రాత్రి 7గం॥లకు శ్రీ త్యాగరాజస్వామి విరచిత దివ్యనామ సంకీర్తనల బృందగానం – అనంతరం దాతలకు సత్కారం– టి.సంతోష్ బృందం నాదస్వరం – పప్పుజ్ఞానదేవ్ – కె.సాయిగిరిధర్, వైలన్ మృదంగం సహకారాలతో సాగింది. ఆంజనేయ ఉత్సవంతో ఇన్ని రోజుల కార్యక్రమాలు సంపూర్ణం అయినాయి. కార్యదర్శి శ్రీ మోదుమూడి సుధాకర్ వందన సమర్పణ చేసారు.

## కేళీ గోపాలం గ్రంధావిష్కరణ సభ

4 జనవరి 2020 శనివారం సప్తపర్ణి బంజారాహిల్స్ హైదరాబాద్‌లో శ్రీ మల్లాది రామకృష్ణ శాస్త్రి వ్రాసుకొన్న జావళీలు – శ్రీ వి.ఎ.కె.రంగారావు ఎంచిన వారి కథలు – రంగారావు గారి నాట్య గీతాలతో కూర్చి అల్లిన కదంబమాల 'కేళీ గోపాలం' గ్రంధ ఆవిష్కరణ జరిగింది.

శ్రీ పప్పు వేణుగోపాల రావు, శ్రీమతి జయప్రభ, డా॥మల్లాది రాజేశ్వరశాస్త్రి, శ్రీ వి.ఏ.కె రంగారావు ఇందు పాల్గొన్నారు. అనంతరం శ్రీమతి యశోదా ఠాకోర్ నాట్యాభినయ కార్యక్రమం జరిగింది.

## శ్రీ త్యాగరాజ సాంస్కృతిక సంఘ సావనీర్

జనవరి 2020 లో జరిగిన 173 వ ఆరాధన సంగీత మహోత్సవముల సావనీర్‌ను సంస్థ విడుదల జేసింది. సంస్థ పూర్వ చరిత్రతో పాటుగా గత కార్యక్రమాల చిత్రాలు – సంస్థమనుగడకు సేకరించిన కొన్ని ప్రకటనలతో పాటుగా వాల్మీకి రామాయణంలో 'సంగీత ప్రశంస', "నాదోపాసకులు నాయుడుగారు" – వేమూరి రామలక్ష్మి గారి వ్యాసాలు, అజ్ఞాత 'తెలుగు విద్వాంసుల'పై ఒకటి, ఆంధ్ర సంగీతరత్న శ్రీరంగం గోపాలరత్నం పై ఒకటి యస్. గిరిజా శంకర్ గారి వ్యాసాలు; 'త్యాగయ్య గారి కృతి సాహిత్యం', "శ్రీ త్యాగరాజ రామాయణం' పై మోదుమూడి సుధాకర్ గారి వ్యాసాలు విజ్ఞానదాయకంగా వున్నాయి.

## సరస్వతీ గానసభ – కాకినాడ


వారు ప్రత్యేక కార్యక్రమంగా ది 29-2-2020 న డా॥బి.విజయగోపాల్ కుంభకోణం వారి వేణుగాన కచేరీని ఏర్పాటుచేశారు. శ్రీ ఎమ్.సత్యనారాయణ శర్మ వైలన్‌పై శ్రీ ఎమ్.సూర్యప్రసాదరావు మృదంగం పై శ్రీ ఎమ్.హరిబాబు ఘటంపై చక్కని సహకారం అందించారు. గౌరవాధ్యక్షులు శ్రీ బాదం మాధవరావు సభ్యులు శ్రీ ఎల్.సత్యనారాయణ కళాకారులను సత్కరించారు. శ్రీ సి.ఎస్ కళాకారులను సభకు పరిచయం చేశారు. శ్రీమన్నారాయణ అంశంతో కచేరీ ప్రారంభించి హంసధ్వనిలో వాతాపిగణపతిం, మోహన రాగం ప్రధాన అంశంగా మోహన రామా, పంతువరాళిలో శివశివయనరాద, ఖరహరప్రియలో ప్రక్కల నిలబడి, వెంకటాచల నిలయం, కృష్ణా నీ బేగనే అంశాలు వినిపించి అలరించారు. అధ్యక్షులు శ్రీ కెవిఎన్. ఆంజనేయమూర్తి, ఉపాధ్యక్షురాలు ఎల్.శేషకుమారి, సంస్థ శాశ్వత ఛైర్మన్ శ్రీ కె.శ్రీరామనరసింగరావు మరియు శ్రీమతి చావలి సూర్యకుమారి తదితర సభ్యులు పాల్గొన్నారు.

## "సంగీతవిదుషి" మల్లాజోశ్యుల అంజని అస్తమయం

విజయనగర ఫైన్ ఆర్ట్స్ సహస్థాపకురాలు, సంగీత విదుషి – వైలన్ విశ్రాంత లెక్చరర్ హైద్రాబాద్ నివాసి శ్రీమల్లాజోశ్యుల జగన్నాధరావుగారి భార్య శ్రీమతి అంజని మార్చి5న రాత్రి (2020) పరమపదించారు. వైలన్ విద్వాంసురాలు కన్యాకుమారి గారికి స్వయానా సోదరి ఈమె. వీరి మరణం పట్ల సంగీత లోకమంతా సానుభూతిని వ్యక్తం చేసింది. వారి సంతాప సభలు పలుచోట్ల జరిగాయి. 'గానకళ' వారి మరణానికి సానుతాపాన్ని తెలియ జేస్తున్నది. వారి ఆత్మకు శాంతి కల్గును గాక!

## 'అనువాదం – అభినందనీయం'

సంగీత, సాహిత్య, ఆధ్యాత్మిక, కళా రంగాలకు దివ్యస్ఫూర్తి నిచ్చిన మహా వాగ్గేయకారులు శ్రీ తాళ్ళపాక అన్నమయ్య ఋణం తీర్చుకోలేదని రేకపల్లి శ్రీనివాసమూర్తి అన్నారు. అన్నమయ్య రచనలును హిందీ భాషలోనికి అనువదించి పుస్తకరూపాన్నిచ్చిన బొక్కా శ్రీరామమూర్తి రాసిన "ఆధ్యాత్మిక విచార్‌శక్తి – అన్నమయ్య సంకీర్తన" హిందీ అనువాద పుస్తకాన్ని అమలాపురం రేకపల్లి నిలయంలో సాహితీ మిత్రమండలి అధ్యక్షులు రేకపల్లి



శ్రీనివాసమూర్తి అధ్యక్షతన జరిగిన సభలో ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కవి, ముమ్మిడివరం మండలం, అయినాపురం బాడవకు చెందిన, ప్రస్తుత ముంబై నివాసి, బహు భాషావేత్త, బొక్కా శ్రీరామమూర్తి ఘనంగా సత్కరించారు. ఈ పుస్తకం పై విశ్రాంత ప్రధానోపాధ్యాయులు పితాని వీరవెంకట సత్యనారాయణ, ఆదిత్య జూనియర్ కాలేజ్ లెక్చరర్ కూడా రాము పుస్తక సమీక్ష చేసి కవిని అభినందించారు..

## దొరకునా ఇటువంటి సేవ.... అన్నమయ్య పురంలో అలరించిన భాగ్యశ్రీ గానం

హైదరాబాద్ మాదాపూర్‌లోని అన్నమాచార్య భావనా వాహినిలో అన్నమయ్య సంకీర్తనలు సందర్శరులను ఆకట్టుకున్నాయి. శనివారం వారాంతపు కార్యక్రమంలో భాగంగా అన్నమయ్య భావనావాహిని వ్యవస్థాపకురాలు పద్మశ్రీ డాక్టర్ శోభారాణి గారి ఆధ్వర్యంలో కుమారి భాగ్యశ్రీ (శ్రీమతి జయప్రద గారి శిష్యురాలు) సంకీర్తనలు ఆలపించారు. సంకీర్తనల భాగంగా చాలదా హరినామ అను హంసధ్వని రాగంలో మొదలుపెట్టి అలాగే నమో నమో రఘుకుల నాటరాగం, చందమామ రావే చక్రవాకరాగం, నగవులు నిజమని యమునా కళ్యాణి, పాప పుణ్యముల హంసానంది ఒక పరి కొకపరి-ఖర హరిప్రియ, అలుకక నడవరో అఠాణ, ఎంతమాత్రమున రాగమాలిక సంకీర్తనలను ఆలపించి ఆహుతులను అలరింపజేశారు. వినయ్ కృష్ణ పొలాని (ఎన్.సి అనంత కృష్ణ, భీమ్‌సేన్ రావు గార్ల శిష్యుడు) వయోలిన్‌పై సాయిశ్రీకర్ వెలిచేటి (గుంటూరు వెంకటరావు గారి శిష్యుడు) మృదంగంపై సహకారం చేసారు.

## శాస్త్రీయ నృత్యం... సంస్కృతికి ప్రతిబింబం

**-మంత్రముగ్ధుల్ని చేసిన లిపికారెడ్డి బృందం నృత్య భక్తిగీతాలాపన**

ముగ్ధమోహనరూపం ... అభినయ ప్రధానమైన కూచిపూడి నృత్యరూపకాలు ఆహుతుల హృదయాలను తట్టి లేపాయి. విశాఖనగరానికి చెందిన నాట్య పరిమళ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో అష్టోత్తర శత నృత్య సంగీతార్చన పేరిట దేశంలోని 108 శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో నిర్వహించ తలపెట్టిన నృత్య సంగీతార్చన 29వ ప్రదర్శన ఇటీవల విశాలాక్షినగర్, రెవెన్యూ కోలనీలో శ్రీకోదండ సీతారామాలయం ప్రాంగణంలో వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో శనివారం జరిగింది. అంతర్జాతీయ కూచిపూడి నృత్యకళాకారిణి, అకాడమీ డైరక్టర్ లిపికారెడ్డి కూచిపూడి నృత్యాంశాలు రమణీయంగా, నయన మనోహరంగా సాగాయి. ప్రతి అంశంలోనూ సన్నివేశానికి అనుగుణంగా నర్తిస్తూ ఆమె అభినయించిన తీరు భక్తుల మదిని దోచింది. ముందుగా మహాగణపతిమ్ ప్రార్ధన నృత్యంతో ప్రారంభించి రఘువంశ సుధ నృత్యరూపకం, అదిగో-అల్లదిగో, అలిమేలు మంగ హరి అవతరంగ, సిరులు మంచిన శబ్దం, బ్రహ్మ కడిగిన పాదం, కృష్ణస్థిం, స్వరపల్లవి వంటి అంశాలను వారు ప్రదర్శించిన తీరు మన కళలపై వారికున్న భక్తి భావాన్ని వెల్లడి చేసింది. ఈ కార్యక్రమానికి అమరావతి జె.ఎ.సి ఛైర్మన్ ఎన్.నాగేశ్వరరెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాస్త్రీయ నృత్యం... సంస్కృతికి ప్రతిబింబాలని అన్నారు. దేశంలో వేంచేసి యున్న 108 శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయ సన్నిధిలో నృత్య సంగీతార్చన పేరిట సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టాలనే తలంపు కూడా స్వామి వారి ఆదేశంలో భాగమే అన్నారు. లిపికారెడ్డి నృత్య దర్శకత్వంలో ఆమె శిష్య బృందం ఎ.సుశీల, నాగబాబు, జీవనప్రియ, భవానీ, సాయిరోషిని, ఇంద్రప్రియ, గగనస్ఫూర్తి, భావన, శ్రీవర్షిణి, ఆకాంక్ష, సాయిసమన్వి, భవ్యశ్రీ, లిఖిత, బ్రహ్మిణి, ప్రియహారిక, వివిధ అంశాలకు తగ్గ నృత్యాలు చేశారు. అలాగే గాయకులు లిపికారెడ్డి, సాయి ఆదిత్య, అక్షయ్ శ్రీవర్షిణి, చరణ్‌తేజ, ఆశ్రిత ఆలపించిన వినాయక నీమూర్తికే, పలుకే బంగారమాయనా, క్షీరాబ్ధి కన్యకకు, విన్నపాలు వినవలె, ఇట్టి ముద్దులాడి మొదలగు భక్తిగీతాలను అందరి ప్రశంసలు పొందాయి. కార్యక్రమంలో విశాలాక్షినగర్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బి.ఆర్.ఎన్.ప్రసాదరావు, శ్రీ కోదండ నేతా రామాలయం అధ్యక్షులు వి.సింహాద్రిరావు, సీనియర్ ఫోటో జర్నలిస్టు, సీషోర్ వాకర్స్‌క్లబ్ కార్యదర్శి ఎం.వి. శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త ఎం.వి.రాజశేఖర్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు.అకాడమీ వ్యవస్థాపకులు కంబాపు సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోపూరి శంకరశర్మ మెమోరియల్ ట్రస్ట్ శ్రీ సరస్వతి సంగీత విద్యాలయ 64వ వార్షికోత్సవం

సద్గురు శ్రీ త్యాగరాజ స్వామి ఆరాధనోత్సవము. మరియు శ్రీ సరస్వతీ సంగీత విద్యాలయ 64వ వార్షికోత్సవం. జనవరి నెల 16వ తేదీ గురువారం సాయంత్రం షిర్డీసాయి బాబ ధ్యాన మందిరం. బాగ్ అంబర్‌పేట లో ఘనంగా జరిగింది. ముందు స్వామి వారి అష్టోత్తరపూజ, విద్యాలయ ప్రార్థన గీతమును తేజశ్విని, యశస్విని గానం చేసారు. హాసిని, నమ్రత, రాగిణీ, మనస్విని,శ్రవంతిలు ఉత్సవ సాంప్రదాయ కీర్తనలను గానం చేయగ, అరుణశ్రీ మరియు వాసుకీదేవి ల శిష్యులు గానం చేసారు. తదుపరి పంచరత్న కీర్తనలను విద్యాలయ ప్రిన్సిపాల్ పోపూరి శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో వందమందికి పైగా గానం చేయడం జరిగింది. వైలెన్ పై శ్రీమతి అచ్యుతకుమారి, మృదంగం పై దుర్గాకుమార్ సహకారాన్ని అందించారు. చివర ముఖ్య అతిధులు శ్రీమతి శోభాశంకర్, వీణా కళాకారిణి మల్లాది శాంతమూర్తి మరియు శ్రీనివాస శర్మల చేతుల మీదుగా విద్యాలయ వ్యవస్థాపకులు పోపూరి శంకర శర్మ రచనలు మరియు ఇతర రచనలు సంగీత పరచిన "సామవేద సారం సంగీతం " అనే సి.డి.ని ఆవిష్కరించడం అలాగే శర్మగారు చే రూపొందించబడిన, శృతి స్వర నిరూపణ పథకం" చిత్రపతమును ఆవిష్కరించి అందరికి ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు శంకర శర్మ గారి కుటుంబం అంతా పాల్గొని కార్యక్రమమును ఆహ్లాదంగ నిర్వహించారు. విద్యాలయం నిర్వహించు సంగీత పరీక్షలలో ఉత్తీర్ణత పొందిన వారికి సర్టిఫికెట్లు అందచేయడమైనది. చివర స్వామివారి మంగళంతో కార్యక్రమము ముగిసింది.

## విశాఖ మ్యూజిక్ అకాడమీ, విశాఖపట్నం

స్థానిక విశాఖ మ్యూజిక్ అకాడమీ విశాఖపట్నం వారి స్వర్ణోత్సవ సంబరాల "సంవత్సరం"లో డా॥ భమిడిపాటి కనకదుర్గాప్రసాద్ గారి వీణావాదన సభ జరిగింది.(జనవరి 25 కళాభారతి). వారికి మృదంగంపై శ్రీ సుసరాపు సుబ్రహ్మణ్యం, మోర్సింగ్ పై శ్రీ జి.వెంకటేష్ సహకరించారు. డా॥ బి.కె.డి కుమార్తె కుమారి వీణాధరి తాళ సహకారం).

'భైరవి' అటతాళ వర్ణం 'విరిబోణి' తో ప్రారంభమైన ఈ కచేరీలో వినాయకా నిను వినా (హంసధ్వని); శోభిల్లు సప్తస్వర (జగన్మోహిని) సాగరశయన విభో (భాగేశ్వరి); గానమూర్తీ (గానమూర్తి); మనవి ఆలకింపరాదటే (నళినకాంతి); ఏతావునరా (కళ్యాణి); ధనశ్రీ రాగతిల్లాన, ఖమాన్ రాగంలో 'వైష్ణవజనతో'; చివరిగా 'కాపీ' లో అన్నమాచార్య సంకీర్తన' జో అచ్యుతానంద' చోటు చేసుకున్నాయి.

వర్ణం కానీ కీర్తన కాని.... మొదలు పెట్టగానే రాగంలోని జీవస్వరాలు పలికించి వాయించడంతో 'అప్పుల్ని' చూచినంత ఆనందం కలిగింది! 'జగన్మోహిని' ఆలాపన కొంచెం సేపే అయినా సప్తస్వరసుందరుల భజింపవె మనసా అన్న త్యాగరాజ స్వామి సందేశం అందింది. నాటి కచ్చేరీలో శ్రీ ఎమ్.డి.రామనాధన్ sÁ+º q kÍ>sÆø ã¶q $uË»uÖ>XÇ s >·¿sÁ an educative and spiritual exercise! 'భాగేశ్వరి' ఆలాపన అద్భుతం! గానమూర్తిని 'గానమూర్తి' లో వీణపై భావించిన తీరు రసాత్మకంగా ఉంది. 'కళ్యాణి'లో 'ఏతావునరా నిలకడ' వాయించి, తాన మాలికగా గౌళ, మాయా మాళవగౌళ, రీతిగౌళ, కన్నడగౌళ, కేదారగౌళ, వాయించిన తీరు అత్యంత మనోజ్ఞంగా ఆహ్లాదకరంగా ఉంది. 'నిలకడ' ఏతావునరా అంటే 'రాగంలో' 'తానం' లో 'పల్లవి'లో వెరసి సంగీతానందంలో అన్నంత హాయిగా ఉంది అటు కళాకారునికీ ఇటు శ్రోతలకీ!

శ్రీ సుసరాపు సుబ్రహ్మణ్యంగారి మృదంగ వాదనం చాటు మీటుల 'బాణీ' సంధానంతో చక్కగా అమరింది. శ్రీ జి.వెంకటేష్ మోర్సింగ్ సహకారం అదనపు సొగసునిచ్చింది. చిన్నదైనా 'తని' హృదయోల్లాస వ్యాఖ్య.

'వృత్తి' 'అల్లోపతీ' అయినా ప్రవృత్తి 'సీతాపతీ' అంటూ నాద మార్గంలో పయనిస్తూ, అటు వైద్యుడిగా ఇటు కళాకారుడిగా సమాజానికి సేవలందిస్తున్న డా॥ బి.కె.డి గారు మంచి కచేరీనందించారు.– **పేరాల బాలమురళీకృష్ణ (గానకళ ప్రత్యేక విలేఖరి)**

## శ్రీ త్యాగరాజు సంగీతసభ–రాజోలు

వారి 15వ వార్షిక సంగీత కార్యక్రమముగా 15-3-2020 ఆదివారం సాయంత్రం 6.30 ని॥ల నుండి ఘటవాద్యరత్న'' శ్రీ సరస్వతుల హనుమంతరావుగారి (టి.పి.గూడెం) చే ఘటనాదతరంగిణి కార్యక్రమం జరిగింది. వీరు ముందుగా మోహనవర్ణం– హంసధ్వనిలో వాతాపి గణపతిం – శుద్ధ ధన్యాసి రాగంలో హిమగిరితనయే – చిత్తరంజనిరాగంలో 'నాద తను మనిశం శంకరం'; మోహనరాగంలో అన్నమాచార్యకీర్తన పొడగంటిమయ్యా – హిందోళరాగంలో కొండలలో నెలకొన్న – సదాశివ బ్రహ్మేంద్రస్వామి కీర్తన పిబరే రామరసం – గరుడగమనతవ; లింగాష్టకం; వందేమాతరం మొదలగు అంశాలు వినిపించారు.ఈ కార్యక్రమమునకు ముఖ్యంగా ప్రధాన అంశంగా హిందోళరాగం లో త్యాగరాజకృతి సామజవరగమనా–ఎంతో రసవత్తరంగా వినిపించి తమదైన శైలిలో ఘటవిన్యాసం చేసారు. వీరికి సహకారంగా వయోలిన్‌పై శ్రీ బి.హెచ్.సీతాపతి రావు,(హైద్రాబాద్) మృదంగంపై శ్రీ కె.యోగీష్ (రాజమండ్రి) తమ పూర్తి సహకారం అందించి కార్యక్రమమును ఆద్యంతం రక్తి కట్టించారు. ఈ సంగీత కార్యక్రమమునకు గ్రామములోని పలువురు పెద్దలు ముఖ్యులు డాక్టర్ ఆమంచి అప్పారావు, శ్రీమతి వెంపరాల శారదగారు –సుబ్బారాయుడు దంపతులు హాజరై నారు.తదనంతరం నిర్వాహకులైన శ్రీ రాచూరి జానకిరామారావు – సీతాలక్ష్మి దంపతుల గృహములో అల్పాహార విందు – కళాకారులకు సత్కారం జరిగింది.

## శ్రీ సంగమేశ్వర సంగీత సమాఖ్య -పిఠాపురం

పై సంస్థఆధ్వర్యంలో శ్రీ సూర్యరాయ విద్యానంద గ్రంధాలయం, పిఠాపురంలో 15.3.20 తేది సా. 6.30 గం.లకు శ్రీ గట్టి సత్యసాగర్, దుబాయ్/పిఠాపురం – మేండలిన్ సంగీత కచేరీ జరిగింది. వాతాపి గణపతిం (హంసధ్వని), ఆడమోడి గలదే (చారుకేశి), బ్రోవభారమా (బహుదారి), ఎందరో మహానుభావులు, సామజవరగమన (హిందోళ), మనవియాలకింప రాదటే (నళినకాంతి), అయ్యప్ప గీతం (శ్రీరాగం), స్వాగతం కృష్ణా (మోహన), దీక్షితార్ పాశ్యాత్య సంగీత వరుస (శంకరాభరణం), భోశంభో (రేవతి), జగదపు చనువుల జాజర (అన్నమయ్య) కీర్తనలు సత్యసాగర్ వాయించి హెచ్చు సంఖ్యలో హాజరైన శ్రోతలను అలరించారు. అతడు దుబాయ్ లో నివసిస్తూండడం వలన అక్కడి సంగీత పోకడలను అధ్యయనం చేస్తున్నాడు. అందుకు ఉదాహరణగా 'వకుళాభరణం' రాగం ఆధారంగా అరేబియన్, భారతీయ సంగీతాలలో తులనాత్మకంగా ఒక అంశం ప్రదర్శించారు. శ్రీ గట్టి కృష్ణకాంత్, దుబాయ్/ పిఠాపురం మృదంగం, శ్రీ చింతపల్లి శ్రీనుబాబు, జల్లూరు పేడ్స్ తో ఉత్సాహవంతంగా వాద్య సహకారాన్ని అందించారు.

## శ్రీ త్యాగరాజ ఆరాధన సమితి, ముంగండ

తూర్పుగోదావరిజిల్లా పి.గన్నవరం మండలంలోని ముంగండ గ్రామములోని శ్రీ చింతామణి గణపతి మందిరంలో శ్రీ త్యాగరాజస్వామి వారి 173వ ఆరాధనోత్సవములు (ఈ గ్రామములో 44 వ) అత్యంత భక్తి శ్రద్దలతో ది.11-1-2020 నుండి ది.15-01-2020 వరకు 5 రోజుల పర్యంతం నిర్వహించబడినవి. ది. 11,1,2020 నాటి ఉదయం కలశస్థాపన చేసి, శ్రీ త్యాగరాజస్వామి వారు మరియు పరివార సమేత శ్రీరామచంద్రమూర్తులకు సహస్రనామ పూజ జరిగినది. ఈ అయిదు రోజులు ఉదయం, సాయంకాలములందు శ్రీ స్వామి వార్లకు సహస్రనామ పూజాదికములు భక్తి పూర్వకముగ నిర్వహించబడినది.

ప్రతిరోజు రాత్రి పూజ అనంతరం సంగీత సభలు నిర్వహించబడినవి. ది. 11.1.2020 తేదీ శనివారం రాత్రి పూజ అనంతరం 7 గంIIలకు విశాఖపట్నంకు చెందిన కుమారి అడ్డాల శ్రీజ గాత్ర సంగీత సభ జరిగినది. వీరికి వయొలిన్‌పై విశాఖపట్నం కు చెందిన కుమారి వ్యాకరణం గాయత్రి విభావరి మరియు శ్రీ వ్యాకరణం రాంవైభవ్ మృదంగంపై సహకరించినారు. ఈ యువ విద్వాంసులు చక్కని ప్రదర్శన చేసి రసజ్ఞుల మన్ననలు పొందినారు.

ది. 12.1.2020 తేదీ ఆదివారమునాడు రాత్రి 7 గంIIలకు విజయవాడకు చెందిన యువ కళాకారులు కుమారి లంక తేజస్వి గాత్ర సంగీతసభ జరిగినది. వీరికి విజయవాడకు చెందిన కుమారి అంబటిపూడి కామాక్షి వయోలిన్‌పైన మరియు శ్రీకార్తికేయ ఆదినారాయణ శర్మ మృదంగంపైన సహకరించినారు. ఈ సంగీత సభ ఆద్యంతం శ్రోతలను అలరించినది.

ది. 13.1.2020 తేదీ సోమవారం రాత్రి శ్రీద్రోణేంద్ర ఫణికుమార్ (విజయవాడ) వేణువాద్య సంగీత సభ వీనులవిందుగా జరిగినది. వీరికి శ్రీ పెరవలి నందకుమార్ (గుంటూరు) వయొలిన్‌పై శ్రీ కమలాకర యోగేష్ (రాజమహేంద్రవరం) మృదంగముపైన, శ్రీ సరస్వతుల హనుమంతరావు (తాడేపల్లిగూడెం) ఘటముపైన సహకారము అందించారు.

ది. 14.1.2020 తేదీ మంగళవారము రాత్రి విశాఖపట్నంకు చెందిన శ్రీమతి రుద్రావఝల కుసుమ కుమారి సంగీతసభ జరిగినది. వీరి కుమార్తె కుమారి కృష్ణప్రియ గాత్ర సహకారాన్ని అందించినారు. వీరికి కుమారి మంథా శ్రీరమ్య (విశాఖపట్నం) వయొలిన్‌పైన శ్రీ మండపాక రవి (విజయనగరం) మృదంగముపైన మరియు శ్రీ సరస్వతుల హనుమంతరావు (తాడేపల్లిగూడెం) ఘటముపైన సహకారాన్ని అందించినారు. ఈ సంగీతసభ ఆద్యంతం రసజ్ఞులను అలరించినది.

ది. 15.1.2020 తేదీ బుధవారం ఉదయం 8 గంIIలకు శ్రీ త్యాగరాజు, శ్రీరామచంద్రమూర్తుల ఊరేగింపు జరిగినది. ఇందు అనేకమంది గాయనీమణులు ఉత్సవ సాంప్రదాయ కీర్తనలను ఆలాపన చేస్తూ వెంట నడిచిరి. అనంతరం శ్రీ త్యాగరాజ విరచిత పంచరత్న కీర్తనలు శ్రీమతి పిన్నింటి అన్నపూర్ణ మరియు వారి శిష్యబృందం గానము చేసినారు. మధ్యాహ్నము 3 గంIIలకు ఔత్సాహిక గాత్ర సంగీత విద్యార్థినీ, విద్యార్థులచే సంగీత నివేదనము జరిగినది.

రాత్రి7గంIIలకు ముంగండ గ్రామానికి చెందిన సోదరీమణులు శ్రీమతి సుసర్ల మాణిక్యాంబ, శ్రీమతి ఖండవల్లి నాగవెంకటలక్ష్మి సుభద్ర యుగళగాత్ర సంగీతసభ వీనులవిందుగా, ఆద్యంతం రసభరితంగా జరిగినది. వీరికి శ్రీ మహీధర శ్రీనివాసరావు (విశాఖపట్నం) వయొలిన్‌పైన, శ్రీ టి.చైతన్య (విశాఖపట్నం) మృదంగం పైన సహకారాన్ని అందించారు. దీనితో ఈ 5 రోజుల సంగీతసభలు దిగ్విజయంగా ముగిసినవి.

## గాయత్రీ మహిళా సంగీత సమ్మండలి – గుంటూరు

ఆధ్వర్యంలో – స్థానిక బృందావన గార్డెన్స్ వేంకటేశ్వరాలయంలో సమ్మండలి 23వ వార్షికోత్సవాలు. 13–3 మరియు 14–3–2020 తేదీలలో అంగరంగ వైభవంగా నిర్వహింపబడినవి.

తొలిరోజు అన్నమయ్య కళావేదికపై, సుప్రసిద్ధ వైద్య శిరోమణి, చీఫ్ న్యూరాలజిస్ట్, డా.వి.విజయ తమ సువర్ణహస్తములతో జ్యోతిని వెలిగించి సభారంభము చేయగా ప్రముఖ వయెలిన్ విద్యాంసులు – సమ్మండలి గౌరవ అధ్యక్షులు నైన – నాదసుదార్ణవ – నాదనిధి. డా. అన్నవరపు రామస్వామి గారు. 2020 సంవత్సరం ప్రత్యేక సంచికను – విశేష సంఖ్యలో ఆహూతులైన రసజ్ఞుల కరతాళ ధ్వనుల మధ్య ఆవిష్కరించారు. వేదికనలంకరించిన సమ్మాన్యులు – విజయవాడ ఆకాశవాణి సంగీత నిర్దేశకులు శ్రీ మోదుమూడి సుధాకర్ తమ సందేశంలో తెలుగు భాషా ఔన్నత్యాన్ని, తెలుగు కీర్తనలు ప్రాముఖ్యాన్ని, తెలుగులో వెల కట్టలేని ఘనమైన కీర్తనలు రచించి, తెలుగు భాషా ప్రాభవాన్ని – లోకమంతటికి చాటిన మన వాగ్గేయ కారుల అనితర సాధ్యమైన ప్రజ్ఞాపాటవాలను తెలియచేసారు. శ్రీ అన్నవరపు రామస్వామి తమ సందేశంలో, అసంఖ్యాక మైన సంగీతరచనలు, అమూల్యమైన కీర్తనలు వెలుగులోకి తీసుకొని రావలసిన అవసరాన్ని నొక్కి వక్కాణించేరు. వెంకటేశ్వరస్వామి దేవస్థానం అధ్యక్షులు, ఆధ్యాత్మిక సంపన్నులు. శ్రీ సి.హెచ్.మస్తానయ్య, కళారాధనా – అందునా సంగీత పరంగా సమాజములో సద్భావనలను గూర్చి సందేశము నందించారు. సభాధ్యక్షులు డా.టి.సూర్యాకాంతం భారతీయ సాహిత్య, సంగీతము కళలే జగత్తునకు గురుస్థానీయములని తెలియజేస్తూ పోతరాజు గోపరాజు, త్యాగరాజుల ప్రభావమును ప్రశంసించేరు.

చి॥కామరాజు కార్తికేయ ఆదినారాయణకు మృదంగం వాద్య ప్రతిభను పురస్కరించుకుని డా.వి.కమలా జయరామ్, శ్రీమతి మాధవపెద్ది మీనాక్షి, శ్రీమతి. యం.వై.శేషురాణి – సమ్మండలి కార్యకర్తలు. బంగార పతక ప్రదానం గావించేరు.

సభానంతరం విజయవాడ కుమారి అంబడిపూడి కామాక్షి వయోలిన్ చి॥కామరాజు కార్తికేయ మృదంగ సహకారంతో – శ్రీ వర్ధమాన కళాకారిణి కుమారి వడ్లమాని శ్రీ విద్య, చెన్నై –కచేరి– శ్రోతల హృదయానందకరంగా జరిగింది. మహాగణపతే నాటరాగంలోను, రంజని నిరంజని–రంజని రాగంలోను రాగాలాపన, కల్పనా స్వరములతో గానం చేసి; వర రాగ లయజ్ఞులు – చెంచు కాంభోజి అనంతరం ఖరహరప్రియ ప్రధానాంశంగా – విస్తారమైన రాగాలాపనతో ప్రక్కల నిలబడి కీర్తనలో చక్కని మనోధర్మాన్ని, దైవదత్తమైన సుస్వర మాధుర్యాన్ని ప్రదర్శించారు.

రెండవరోజు 14.3.2020 స్టేట్ టాక్స్ అసిస్టెంట్ కమీషనర్ విజయవాడ శ్రీమతి పి.ధనలక్ష్మి జ్యోతి ప్రజ్వలనం చేసారు. ముఖ్య అతిధి కళారత్న శ్రీ వేదాంతం రాధేశ్యామ్ కళారంగాన్ని ప్రోత్సహింపవలసిన అవసరాన్ని విశదం చేసారు. శ్రీమతి పి.ధనలక్ష్మి ధార్మిక రంగానికి కళలకు గల అనుబంధాన్ని వివరించేరు. తదనంతరం చెన్నై కళాకారులు శ్రీ విష్ణుదేవ్ నంబూద్రి తన అసాధారణ ప్రజ్ఞను ప్రదర్శిస్తూ కానడ – అటతాళవర్ణం – గతి భేదాలతో – ప్రారంభించారు. వాతాపిగణపతి రాగాలాపన అనితర సాధ్యమైన కల్పనా స్వరాలతో శ్రోతలను పరవశులను చేసారు. శోభిల్లు సప్తస్వర – కీర్తన – నంబూద్రి వారి విశిష్ట బాణీకి మచ్చుతునక అయింది. శ్రీ ఆర్.దినకర్ – వయోలిన్– శ్రీ పి.ఫల్గుణ్ మృదంగం – అద్భుతమైన సహకారంతో కచ్చేరి అమితంగా రక్తికట్టింది. రెండురోజులలో పాల్గొన్న అతిధులు ఉచిత సత్కారములతో ఉత్సవం సుసంపన్నమైనది. **– టి.యస్.కె.**

## “చైతన్య భారతి”– చీరాల

ఆధ్వర్యంలో వైభవంగా జరిగిన శ్రీత్యాగరాజ స్వామి వారి ఆరాధనోత్సవాలు

స్థానిక సాంస్కృతిక సమితి చైతన్య భారతి ఆధ్వర్యంలో సంగీత సద్గురు శ్రీ త్యాగరాజ స్వామి వారి ఆరాధనోత్సవాలు జనవరి 15 నుండి పంచాహ్నిక దీక్షతో ముంతావారి సెంటరునందు గల శ్రీఎన్‌వీఎస్ ఎస్‌జేఆర్ ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఎంతో అంకిత భావం, భక్తి శ్రద్ధలతో జరిగాయి.

మొదటిరోజు ఉదయం 10 గంటలకు శ్రీ స్వామి వారి చిత్రపటంతో చీరాలపుర వీధులలో నగరోత్సవము శ్రీ కల్వకూరి సుబ్బారావు పార్టీ మంగళ వాద్యాల నడుమ జరిగింది.

అనంతరం శ్రీ త్యాగరాజస్వామికి పూజాదికాలు, స్థానిక శ్రీ వాణీ కళానికేతనము విద్యార్థినీ విద్యార్థులచే, శ్రీ స్వామివారి పంచరత్న కీర్తనల బృందగానం జరిగి, తీర్థ, ప్రసాద వినియోగం జరిగింది.

సాయంత్రం 6.30 గం॥లకు జరిగిన శ్రీ త్యాగరాజ స్వామి ఆరాధనోత్సవ ప్రారంభ సభకు డాక్టర్ పోలవరపు వేంకటేశ్వర ప్రసాద్ అధ్యక్షతవహిస్తూ తమ తొలిపలుకులలో చీరాలలో శ్రీ త్యాగరాజ ఆరాధనోత్సవాల పేరిట సంగీత, సాహిత్య కార్యక్రమాలు జరుగుటకు శ్రీ చీరాల వెంకటరావు పంతులు ఆద్యులు కాగా, చైతన్య భారతి అనే సాంస్కృతిక సమితి గత 39 సం॥లుగా జయప్రదంగా, నిర్విఘ్నంగా

నిర్వహిస్తూ దేశ సాంస్కృతిక చిత్రపటంలో సమితికి ప్రత్యేక స్థానాన్ని సంపాదించిందని అన్నారు.

సాహిత్యపు విలువలు తెలుసుకుని సంగీతాన్ని ఆస్వాదించాలని, శాస్త్రీయ సంగీతం గానం చేయడం వలన గ్రహణ శక్తి, ధారణశక్తి, చెందుతాయని, నేటి యువతీయువకులు ముఖ్యంగా శాస్త్రీయ సంగీతం చేర్చుకోవాలని సూచించారు.

మనకు నచ్చిన సంగీతం వినడం వలన మెదడుమీద నిద్రవచ్చినట్లు, విరామం పొందినట్లు ఉంటుందని, వైద్యరంగంలో పలు సందర్భాల్లో రుజువైనదని, తల్లిదండ్రులు తమ పిల్లలను సంగీతం నేర్చుకునేందుకు ప్రోత్సహించాలన్నారు.

ముఖ్య అతిథిగా ప్రముఖ చలన చిత్ర నటులు శ్రీ ఏ నాగరాజుగారు (హైదరాబాద్) మాట్లాడుతూ లవుడు పాత్ర నటించడానికి తనకు అవకాశం లభించడం అదృష్టమని, తర్వాత రామ సంబంధంగా అనేక పౌరాణిక చిత్రాలలో నటించి, నిత్యము రామస్మరణ అర్చన చేస్తూ విశిష్టతను పొందుచున్నానని అన్నారు.

తను నటించిన చిత్రాలన్ని నిజంగా దృశ్యకావ్యాలని పిల్లలకు సత్ప్రవర్తన నేర్పాయని, నేటి టీవీ సీనియల్స్‌కు దూరంగా ఉండటం మంచిదన్నారు.

తమ అమృత హస్తాలతో జ్యోతి ప్రజ్వలన గావించి సభను ప్రారంభించిన పట్టణంలోని ప్రముఖ వైద్య నిపుణురాలు డాక్టర్ శ్రీమతి యార్లగడ్డ అంజలి మాట్లాడుతూ, మానసిక ప్రశాంతతకు, శారీరక రుగ్మతలు పోవడానికి శాస్త్రీయ సంగీతం వినమని, తన వద్దకు వచ్చిన రోగులందరికి సూచిస్తున్నానని అన్నారు. సమితి కార్యవర్గసభ్యులు శ్రీమేళ్ళ చెరువు ఉదయకుమార్ వందన సమర్పణతో సభ ముగిసింది.

తర్వాత, అమెరికాకు చెందిన కు ॥ రాజనాల వందిత శ్రీమనోజ్ఞ గాత్ర కచ్చేరి వీనుల విందుగా జరిగింది. వీరు తమ కచ్చేరీని "చక్రవాకం"లో గజాననం తం గణేశ్వరం అంటూ శ్రీ గణపతినిస్తుతిస్తూ, ''నాటకురంజిలో'' చలమేల అనువర్ణం "కళ్యాణి" లో శివకామేశ్వరి, పూర్ణచంద్రికలో "
''తెలిసిరామ చింతన, ''మాయామాళవగౌళలో దేవదేవ కలశాంబికే, కళ్యాణ వసంతంలో నాదలోలుడై "హంసధ్వనిలో శ్రీ రఘుకుల॥ ''హంసనాదంలో'' తెలిసిరామచింతన. ''హంసనాం''లో బంటురీతి కర్ణపేయంగా, గానం చేసి ఆహుతులను ఆకట్టుకున్నారు. తమ ప్రధానాంశముగా "విడముసేయవేనన్ను" అను శ్రీత్యాగరాజకీర్తన గానం చేసే ముందు "ఖరహరప్రియ" రాగాలాపన చేసి తనకు ఉజ్వల భవిష్యత్తు గలదని నిరూపించుకున్నారు.

తర్వాత సింహేద్ర మధ్యమంలో "నిన్నే నెరనమ్మితి", హరకాంభోజిలో 'ఉండేది రాముడొక్కడు'' అను శ్రీత్యాగరాజస్వామి కీర్తనలను మధురంగా గానం చేసి, చివరలో శ్రీ అన్నమయ్య కీర్తన "ఒకపరి", శ్రీపురందరదాసు కీర్తన "స్మరణొందే" శ్రీనారాయణ తీర్థ తరంగం "పూరయ మమకామం" గానం చేసి బేహగ్‌లో తిల్లానాతో ముగించారు.

వీరికి వయొలిన్‌పై శ్రీధూళిపాళ శ్రీనివాస్ (దాచేపల్లి) మృదంగం పై శ్రీ చావలి కృష్ణమోహన్ (విజయవాడ) చక్కగా సహకరించారు.

రెండవరోజు సాయంత్రం హైద్రాబాద్ వాస్తవ్యులు శ్రీదీవి రవికాంత్ గాత్ర కచ్చేరి జరిగింది. ఘనమైన గాత్ర సంపద స్పష్టమైన పదోచ్చారణ గాత్రంలో చక్కటి ఒదుగు గలిగిన వీరు తమ కచ్చేరీని సావేరి వర్ణంతో ప్రారంభించి "ఆందోళిక"లో రాగసుధారస, "అసావేరి"లో మాపాల వెలసిన," శ్రీరంజనిలో'' భువిదాసుడనే" అను శ్రీత్యాగరాజ కీర్తనలను కడుమధురంగా చేసి తమ ఉపప్రధానాంశంగా ''వాచస్పతి''రాగాలాపన చేసి అందు "కంటచూడుమి" అను శ్రీత్యాగరాజ కీర్తన అలనాడు సావిత్రి అనే తావున నెరవల్ చేసి స్వరకల్పన చేసిన తీరు ఆహుతులను రంజింపచేసింది. ప్రధానాంశంగా మధ్యమావతి రాగాలాపన విస్తారంగా చేసి అందు 'అడిగి సుఖముల నెవరు' అను శ్రీ త్యాగరాజ కీర్తన గానం చేసి 'నీకే దయబుట్టి' అనే తావున నెరవల్ చేసి స్వర కల్పన చేసి తన ప్రత్యేకతను చాటుకున్నారు.

తరువాత శ్రీ అన్నమయ్య కీర్తన దేవదేవం భజే, శ్రీ నారాయణతీర్థ తరంగం– గోవర్ధన గిరిధర గానం చేసి, తమ కచ్చేరీని ముగించారు. వీరి కచ్చేరీకి వయోలిన్‌పై కు॥ అంబటిపూడి కామాక్షి (విజయవాడ) మృదంగంపై డాక్టర్ కందుల అనిల్‌కుమార్ (విజయవాడ), ఘటంపై శ్రీ సరస్వతుల హనుమంతరావు (తాడేపల్లిగూడెం) చక్కగా సహకరించి కచ్చేరీని రక్తి కట్టించారు.

మూడవ రోజు సాయంత్రం హైద్రాబాద్ వాస్తవ్యులు, శ్రీమతి శ్రీవిద్యా జానకిరామన్ గాత్ర కచ్చేరి జరిగింది.

వీరు తమ కచ్చేరీని దర్బార్‌లో వర్ణం చలమేల తో ప్రారంభించి నాటలో శ్రీత్యాగరాజ కీర్తన నిన్నే భజన సేయువాడను, ''శ్యామలో'' శాంతములేక", అభేరీలో నగుమోము, శోభిల్లు సప్తస్వర, తెలిసి రామ చింతన అను శ్రీత్యాగరాజ కీర్తనలు కర్ణపేయంగా గానం చేసి, ఆహుతులను ఆకట్టుకున్నారు.

వీరు తమ ఉపప్రధానాంశంగ ''వరాళి''లో శ్రీశ్యామశాస్త్రి రచన "కరుణ జూడవమ్మా", ప్రధానాంశంగా

"కాంభోజి రాగాలాపన చేసి అందు "ఎవరిమాటవిన్నావో "గానం చేసి "పరమభక్త పరాది అనే తావున నెరవల్ చేసి, స్వరకల్పన చేసిన తీరు కమనీయంగా ఉండి ఆహుతుల హృదయాలను ఆకట్టుకుంది.

చివరిగ 'ఖమాన్" లో 'రామరార! సీతారామరారా' అను శ్రీ త్యాగరాజ కీర్తన, బిందుమాలినిలో గోవర్ధన గిరిధర అను శ్రీ నారాయణ తీర్థతరంగం, "బేగడలో" శ్రీ అన్నమయ్య కీర్తన "నారాయణతే" మధురంగా గానం చేసి చివరిలో కాపిలో తిల్లానాతో తమ కచ్చేరీని సుసంపన్నం చేశారు.

వీరి కచ్చేరీకి వయోలిన్ పై శ్రీమతి బి.వి. దుర్గాభవాని (విజయవాడ), మృదంగంపై శ్రీ పీవీ ఎస్. ఫల్గుణ్ (విజయవాడ) ఘటంపై శ్రీమార్టూరు హరిబాబు (గుంటూరు) తగురీతిన సహకరించి జయప్రదం చేశారు.

నాల్గవ రోజు సాయంత్రం కాకినాడ వాస్తవ్యులు శ్రీ ఆకొండి శ్రీనివాస రాజారావు గాత్ర కచ్చేరి జరిగింది. ఆహుతులు నాడి తెలిసిన వీరు తమ కచ్చేరీని తోడి రాగ వర్ణం "ఏలానాపై తో ప్రారంభించి, "హంసధ్వనిలో"లో శ్రీ ముత్తు స్వామి దీక్షితుల వారి రచన "వాతాపిగణపతిం", హంసనాదంలో "బంటురీతి", ''బిందుమాలినిలో ఎంతముద్దో , హిందోళంలో సామజవరగమన", అను శ్రీత్యాగరాజ కీర్తనలను మధురంగా గానం చేసి, సభికులను సమ్మోహన పరిచారు.

వీరు తమ ఉపప్రధానాంశంగా పంతువరాళి రాగాలాపన చేసి అందు శ్రీత్యాగరాజ కీర్తన "శంభోమహాదేవ" గానం చేసిన తీరు బాగున్నది.

తర్వాత "ఆనందభైరవిలో శ్రీత్యాగయ్య కీర్తన "నీకే తెలియక పోతే", కదన కుతూలహంలో శ్రీ కొచ్చెర్లకోట వారి రచన 'నీ దయకోరితి రామా',

వరుసగ 'చంద్రకౌశిలో' బాగాయనయ్యా, "నాగస్వరావళిలో శ్రీ పతేనీపద మధురంగా గానం చేసి ప్రధానాంశంగా 'కీరవాణి' రాగాలాపన, అందు కలిగి యుంటే గదా " శ్రీ త్యాగరాజ కీర్తన, అందు భాగవతాదుల అనేతావున నెరవల్ చేసి స్వరకల్పన చేసిన తీరు మధురంగా ఉంది.

ఆహుతుల హృదయాలను రంజింపచేసింది. అనర్గళంగా మూడు గంటల పాటు కచ్చేరి చేసిన వీరి గళంలో అలసట ఏ మాత్రము లేకపోవడం గమనార్హం.

చివరిలో శ్రీ నారాయణ తీర్థుల తరంగం కాపీలో కలయ కళ్యాణ నారాయణ మధురంగా గానం చేసి చివరిగా తిల్లానా ఉదయరవిచంద్రికలో గానం చేసి కచ్చేరీని సంపన్నం చేశారు.

వీరి కచ్చేరీకి వయోలిన్‌పై శ్రీ పాలపర్తి నాగేశ్వరరావు (విజయవాడ) మృదంగంపై శ్రీబీరక సురేష్‌బాబు (గుంటూరు) ఘటంపై శ్రీ ఇంగువ ఆంజనేయశాస్త్రి (విజయవాడ) చక్కగా సహకరించి కచ్చేరీని రక్తి కట్టించారు.

అయిదవ రోజున ఉదయం 11 గంటలకు శ్రీ సీతారామస్వాములు కళ్యిణ మహోత్సవము, బ్రహ్మశ్రీ మునగపాటి వేంకట సుబ్రహ్మణ్య శాస్త్రి ఆధ్వర్యంలో శ్రీ కొణికి చంద్రశేఖర్ సావిత్రి దేవీ దంపతులు సీతమ్మవారివైపు శ్రీ మేళ్ళ చెరువు దుర్గాప్రసాద్, సీతామాధవి దంపతులు శ్రీరామచంద్రునివైపు, పీటలపై కూర్చొని, శ్రద్ధాశక్తులతో కళ్యాణం నిర్వహించారు.

సాయంత్రం చెన్నై వాస్తవ్యులు, చిన్మయ సిస్టర్స్‌గా పేరొందిన శ్రీమతి ఉమ, శ్రీమతి రాధికల గాత్ర యుగళ కచ్చేరి జరిగింది. వీరు తమ కచ్చేరీని మాయామాళవగౌళలో స్వాతి తిరునాళ్ కీర్తన "దేవ దేవ కలయామితే"తో ప్రారంభించి, 'పూర్ణ చంద్రికలో తెలిసి రామచింతనతో, సీతమ్మమాయమ్మ వసంతలో, శ్రీ త్యాగరాజ కీర్తనలు గానం చేసి 'లతాంగి'లో శ్రీపట్నం సుబ్రహ్మణ్యం అయ్యర్ కీర్తన "అపరాధములన్ని మన్నించి" గానం చేసే ముందు రాగాలాపన కమనీయంగా చేసి చివరిలో స్వరకల్పన చేసిన తీరు ఆహుతులను, ఆనందపరచింది.

వీరు తమ ప్రధానాంశం "తోడి" రాగాలాపన, అందు శ్రీ త్యాగరాజ స్వామి కీర్తన 'ఎందుకు దయరాదురా' కీర్తన కర్ణపేయంగా గానం చేసిన అందు 'జాగేల అనే తావున నెరవల్ స్వరకల్పన చేసి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.

తర్వాత 'సామ'లో శ్రీ సదాశివ బ్రహ్మేంద్రుల కీర్తన ''మానస", యమన్ కళ్యాణిలో శ్రీ అన్నమయ్య సంకీర్తన భావయామి గోపాలబాలం, ''గోవర్ధన గిరిధార'', నాదనామక్రియలో శ్రీరామదాసు కీర్తన ''ఏ తీరుగనను'', ధనకాపిలో శ్రీపురందరదాసు కీర్తన "జగదోద్ధారణ", జోన్ పురిలో

శ్రీ పురందర దాసు కీర్తన "రామమంత్ర జపిసో" మధురంగా గానం చేసి చివరిగ ఖమాస్‌లో "తిల్లానా"తో ముగించారు.

వీరి కచ్చేరీకి వయోలిన్‌పై శ్రీపెరవలి నందకుమార్ (గుంటూరు) మృదంగంపై శ్రీ కే సద్గురు చరణ్ (విజయవాడ) ఘటంపై "శ్రీమార్టూరు హరిబాబు'' (గుంటూరు) చక్కగా సహకరించి కచ్చేరీని రక్తి కట్టించారు.

చైతన్య భారతి కార్యదర్శి శ్రీ భాగినారాయణ శాస్త్రి వందన సమర్పణతో శ్రీ స్వామివారి ఆరాధనోత్సవ కార్యక్రమాలు సుసంపన్నమైనాయి. **- నివేదిక కరుణశ్రీ భాగిచీరాల**

## సద్గురువుల కోవకు చెందిన వారు శ్రీపోరూరి

చీరాల, చైతన్య భారతి మరియు శ్రీవాణీ కళానికేతనము (సంగీత విద్యాలయం) సంయుక్త ఆధ్వర్యంలో స్వర సామ్రాట్ శ్రీ పోరూరి లక్ష్మీనరసింహారావు 19వ వర్ధంతి కార్యక్రమం జరిగింది.

ది 20/01/2020 సాయంత్రం శ్రీ ఎన్.వీ.ఎస్ మరియు ఎస్.జే.ఆర్ ఆర్యవైశ్య కళ్యాణ మండపములో జాండ్రపేట హైస్కూల్ విశ్రాంత ప్రధానోపాధ్యాయులు శ్రీగుత్తి హేరంబరావు అధ్యక్షతన శ్రీపోరూరి వారి సంస్మరణ సభ జరిగింది. తొలుత అతిధులను పూర్ణకుంభంతో, వేదమంత్రాలు, మంగళ వాద్యాల నడుమ స్వాగతం పలికిన పిదప, తమ తొలి పలుకులుగా శ్రీహేరంబరరావు మాట్లాడుతూ, తమ స్కూలు విద్యార్థులకు తరచుగా సంగీతంలో శ్రీ పోరూరి వారు శిక్షణ ఉచితంగా ఇచ్చే వారని, చీరాల పరిసర ప్రాంత ప్రజలకు సంగీతామృతాన్ని 5 దశాబ్దాలకు పైగా, ఒక కళాకారునిగా, ఒక సంగీత నిర్దేశకునిగా, ఒక సంగీత ఉపాధ్యాయులుగా ఉత్తమ సేవలందించిన గొప్ప సహృదయులు శ్రీ పోరూరి వారని, అందు వలనే సద్గురువుల కోవకు చెందుతారంటే, అది, అతిశయోక్తి కానేకాదన్నారు.

సమాజంలో హృదయానికి చెప్పే చదువు లేదని, ప్రస్తు చదువు భారతీయ సంస్కృతిని ప్రతిబింబించుట లేదని, శారీరకంగా, మానసికంగా ఇబ్బంది పెట్టేవారుసమాజంలో నేడు ఎక్కువై నారని, సంగీతం హృదయానికి సంబంధించిన విద్యయని, అందులో ప్రేమ కరుణ, జాలి, క్రమశిక్షణ, నీతి నియమనిబంధనలున్నాయని, మామూలు "చదువు" చెప్పలేనిది "సంగీతం ద్వారానే ప్రాప్తిస్తాయని అన్నారు.

ముఖ్య ఉపన్యాసకులుగా హైద్రాబాద్ నుండి విచ్చేసిన శ్రీమతి పిరాట్ల జయలక్ష్మీ మాట్లాడుతూ.., పూర్వకాలంలో సంగీత బోధన, గురుకుల పద్ధతిలో ఉండేదని తల్లిదండ్రుల తర్వాత స్థానం, గురువుదేనని, గురుశిష్య, సంబంధం కృత, త్రేతా, ద్వాపర, కలియుగాలలో ఎలా ఉండేదో, సోదాహరణంగా వివరించారు.

నేటి సమాజంలో గురువుకు వందనం చేసే సమయం, గురువుని భౌతికంగా కలిసి, సంగీత విద్య నేర్చుకునేది, కరువైనదన్నారు.

గురువు తనకు తెలిసిన విద్యను ధారపోస్తే శిష్యుడు ఆవిద్యను శ్రద్ధా శక్తులతో కష్టపడి నేర్చుకుని గురువుకు మంచి పేరు ప్రఖ్యాతలను గడించాలన్నారు.

శ్రీ పోరూరి నిరాడంబరజీవియని రాష్ట్రస్థాయిలో వారికి సద్గురువుగా గుర్తింపు వచ్చిందని, సర్వస్వం, ధారపోసిన శిష్యులు వారికి ఉండటం ఇప్పటికీ శ్రీ పోరూరి వారి జయంతి, వర్ధంతి సభలు జరగడం ఎంతో ముదావహమన్నారు.

ప్రముఖ చలన చిత్ర నటులు శ్రీ పోలాప్రగడ జనార్ధనరావు (జెన్ని) ముఖ్యఅతిధిగా ప్రసంగిస్తూ, మన అందరికి అమ్మ గురువని, బాహ్యశుద్ధి కంటే, అంతఃశుద్ధి ప్రధానమని, చైతన్య భారతి (చీరాల) లాంటి సాంస్కృతిక సంస్థలు, దినదినాభివృద్ధి చెందడంకోసం భగవంతుడు మూడు మార్గాలు అందించాడని అని అన్నారు. నిర్వాహకులు (కళాపోషకులు), ఆడియన్స్ ప్రేక్షకులు, అని అన్నారు. మానవునికి పుస్తకాలు, సంగీతం ఉత్తమ స్నేహితులని, అన్నారు. అమ్మవేసిన పునాది మీద, పటిష్టమైన సౌధాలు, నిర్మించవచ్చుని, తల్లిదృష్టి పడని వారికి, భగవంతుని దృష్టి కూడ, పడదంటారు. అని అంటూ మనిషిలో అహంకారం లేనంత వరకు, ఉన్నత స్థానానికి ఎదుగుతూనే ఉంటాడని ముగించారు. తమ అమృత హస్తాలతో జ్యోతి ప్రజ్వలన గావించిన స్థానిక ఐటీసీ లిమిటెడ్ ఫ్యాక్టరీ ఎకౌంటెంట్ శ్రీ లొల్లా నిరంజన్ మాట్లాడుతూ శ్రీ పోరూరి వారు ఆర్థిక స్తోమత లేని వారికి ఉచితంగా సంగీతంలో శిక్షణ ఇచ్చేవారని. మంచి శిష్య పరంపరను తయారు చేశారని, వేటపాలెం, లలితకళాసమితి నిర్వహించే శ్రీత్యాగరాజస్వామి ఉత్సవాలకు ఎంతో సేవలందించారని ఆయన బహుముఖ ప్రజ్ఞాశాలి అంటే అతిశయోక్తి కాదని అన్నారు.

ఈ సభలో ప్రముఖ సంగీత విద్యాంసులు శ్రీ రంగావఝుల పాండురంగశర్మకు ఘనంగా సన్మానం, శ్రీవాణీకళానికేతనము విద్యార్థినీ, విద్యార్థులు చేశారు.

తనకు జరిగిన సన్మానానికి సమాధానమిస్తూ శ్రీ శర్మగారు. సద్గురువులైన శ్రీపోరూరి వారికి యోగ్యత, నియమనిబద్ధత గలిగిన శిష్యులు ఎంతో మంది ఉండటం చాలా అభినందించదగిన విషయమని తల్లిదండ్రులకు ఆబ్ధీకాలు పెట్టని ఈ రోజుల్లో శిష్యులు గత 19 సం॥లుగా తమ గురువు పేరిట సంస్మరణోత్సవాలు చేయడం చాలా అరుదైన విషయమని అటువంటి సద్గురువుల కటాక్షం తనకు కూడా లభించడం తన అదృష్టమని అన్నారు.

ఇంత ఘనమైన సన్మానం అందుకోవడం తన జీవితంలో ప్రధమం అన్నారు.

తర్వాత జరిగిన పాండురంగశర్మ గాత్ర కచేరీలో ముందుగా శ్రీపట్నం సుబ్రహ్మణ్యం అయ్యర్ వర్ణం అభోగిలో ప్రారంభించి, "నటనారాయణి"లో దీక్షితార్‌కీర్తన 'మహాగణపతి', మాయామాళవగౌళలో శ్రీ త్యాగరాజకీర్తన 'విదులకు మ్రొక్కెద, 'శుద్ధధన్యాసిలో శ్రీముత్తు స్వామికీర్తన' 'శ్రీపార్థసార్ధధిన పాలితోస్మీ, 'కళ్యాణిలో శ్రీ త్యాగరాజకీర్తన 'తల్లీ నిన్ను నెరనమ్మినాను', ఖమాస్‌లో శ్రీ త్యాగరాజకీర్తన' 'సుజనజీవన' కడు మధురంగా గానం చేసి తర్వాత కేదారగౌళలో శ్రీ శ్యామశాస్త్రి కీర్తన 'పరాకేల అంబపరపాలింప', అభేరిలో మైసూరు వాసుదేవాచార్ కీర్తన 'భజరే రేమానస' గానం చేసి చివరిలో శ్రీతంజావూరు శంకరయ్య తిల్లానా

'ఆనందభైరవి తో శ్రావ్యంగా గానం చేసి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.

వీరి కచ్చేరీకి వయోలిన్‌పై శ్రీ కొమాండూరి అనంతశౌరి రాజన్, మృదంగం పై పి. శ్రీనివాసగోపాలన్, ఘటంపై శ్రీ కే.వీ రామకృష్ణ, చక్కగా సహకరించి కచ్చేరీని రక్తి కట్టించారు.

చైతన్య భారతి కార్యదర్శి "శ్రీ భోగి నారాయణ శాస్త్రి వందన సమర్పణతో ఆ రోజు కార్యక్రమం ముగిసింది.

## సంగీత విద్వత్సభ, కాకినాడ

74వ వార్షికోత్సవాలలో భాగంగా 19 జనవరిన గాయత్రి వెంకట రాఘవన్ చెన్నై గాత్ర కచేరీ జరిగింది. నాటలో శ్రీ మహాగణపతి, తోడి– దాచుకోవలెనా, వందేవాసుదేవం, ఎన్నగాను రామభజన, శ్రీమన్నారాయణ అంశాలు చోటు చేసుకున్నాయి.

బి.వి. రాఘవేంద్రరావు, పి ఫల్గుణ్, కె శ్రీనివాస్, సహకారంతో చక్కగా నడచింది.

20 జనవరి అశ్వత్థ్ నారాయణ్ చెన్నై గాత్రంలో వలచి వచ్చి రాగమాలిక వర్ణం, జ్ఞానమొసగరాదా, యోచనా కమలలోచనా, నటనల భ్రమయకు, పలుకే బంగారమాయెనా, కాంభోజిలో ఓరంగ సాయి ప్రధాన అంశంగా భాసిల్లింది. బి.వి. రాఘవేంద్రరావు, పి ఫల్గుణ్, కె శ్రీనివాస్, సహకారంతో చక్కగా నడచింది.

1న శ్రీమతి వసుధరవి– చెన్నై కరుణింప వర్ణం, దేవదేవ, నీమది చల్లగా, సింహేంద్ర మధ్యమంలో నిన్నే నమ్మితినయ్య ప్రధానఅంశంగా వినిపించారు. కచేరీ చురుకుగా సాగింది. కారైకల్ ఎం.వీ సుబ్రమణయన్, డి ధర్మారావు, ఎస్. హనుమంతరావు (ఘటం) ప్రక్కవాద్యాలు.

22న అభిలాష్ గిరి ప్రసాద్ – చెన్నై వనజాక్షి వర్ణం, నాటలో నమోనమో,రంగనాయకం, నిరవధి సుఖద, భైరవిలో చేతులార శృంగారము ప్రధానంశంగా వినిపించి అలరించారు.

కారైకల్ ఎం.వీ సుబ్రమణియన్, ఎమ్. ఏడుకొండలు, ఎస్, హనుమంతరావు తగిన రీతిగా సహకరించారు.

23 న ఈ.ఆర్ జనార్ధన్ చెన్నై శాక్సోఫోన్ కచేరీకి బి.వి. దుర్గాభవాని, వైలన్‌పై, శేఖర్ –చెన్నై డోలుపె, ఎం.హరిబాబు ఘటంపై సహకరించారు. సరసుడ నిన్నే వర్ణం, వాతాపి గణపతిం, ఆనందభైరవిలో మరివేరే, బహుదారిలో బ్రోవభారమా, శుభపంతు వరాళిలో ఎన్నాళ్ళు యూరకే ప్రధానాంశంగా వినిపించి చివరలో రఘువంశతో ముగించారు.

24న శ్రీమతి వారణాసి అరుణరేఖ బృందం ముంబాయి వారి కూచిపూడి నృత్యం ప్రత్యేకతను సంతరించుకుంది.

ప్రతి అంశంతో తమ ప్రత్యేకతను నిలుపుకున్నారు.

25న ప్రియాసోదరీమణులు షణ్ముఖ ప్రియ–హరిప్రియలగాత్రం సంప్రదాయ బద్ధంగా సాగింది. కీర్తన భావాలకు అద్దం పట్టింది. విశేషంగా జనం విచ్చేసి హాలు నిండిపోయింది. చురుకులు చమక్కులతో ఎటువంటి గడబిడాలేని శుద్ధ సంగీతాన్ని వినిపించారు.

జలజాక్ష నిన్నే వర్ణం, శివశివయనరాదా, ఏమని పొగదుదురా, వెడలెను కోదండపాణి –హైమవతిలో రాగం, తానం పల్లవిలో తమ ప్రతిభ చూపారు.

26న శ్రీమతి మైధిలీ అనూప్ బృందం హైద్రాబాద్ వారి మోహినీ అట్టం నృత్యప్రదర్శన కాకినాడ వాసులకు విశేషంగా అనిపించింది. అలరించింది.

27న 'ప్రవాహం' పేరున చెన్నై మహిళామణుల వాద్యగోష్టి ఆకర్షణగా నిలిచింది శ్రోతలకు. పట్టైన అంశాల జోలికి పోకుండా వలచి వచ్చి, వాతాపి, జగదానందకారక, తులసి దళములచే, సరస సామదాన, రార వేణుగోపబాల అంశాలు వినిపించారు.

కుమారీలు ఎస్ అంజని (వీణ) ఈమని పూర్ణిమ (వేణువు) టి.వి. సుకన్య (వైలన్) ఎస్ అశ్విని మృదంగం, ఆర్ రమ్య (ఘటం).

28న పాల్ఘాట్ రామ్‌ప్రసాద్ చెన్నై గానం సీజన్‌లో ఉత్తమ కచేరీగా భాసించింది. ఎవరిబోధన వర్ణం, ఎన్నగాను రామభజన, జనని నిన్నువినా, చాలకల్లలాడ, గోవర్ధనగిరీశం, అమీర్ కళ్యాణిలో వెంకటశైల విహార ప్రధాన అంశంగా భాసించింది.

ఎమ్. సత్యనారాయణశర్మ వైలన్, కె సద్గురుచరణ్, మృదంగం, ఎమ్. సూర్యప్రసాద్ ఘటం ప్రతిభావంతంగా సాగాయి. కార్యదర్శి వక్కలంక రామకృష్ణ సహకరించిన వారందరికీ వందన సమర్పణ చేశారు. సర్వశ్రీ ఎం.వి.జి. రాజు, జి.ఎస్.కె.డి. వెంకట్రావు, ఎన్.మణిబాబు, ఆర్.ఎస్.ఆర్. ఆంజనేయులు , శ్రీమతి చావలి సూర్యకుమారి, శ్రీమతి ప్రభల రాజేశ్వరి తదితరులు కార్యక్రమ విజయవంతానికి ఎనలేని కృషి చేశారు. అధ్యక్షులు శ్రీ నారాయణం మురళి, కార్యదర్శి శ్రీ వక్కలంక రామకృష్ణ సహకరించిన వారందరికీ వందన సమర్పణ చేశారు.

### అభినందనలు

ప్రముఖ మృదంగ, ఘట, జలతరంగిణి వాయిద్య కళాకారులు శ్రీనేమాని సోమయాజులు గారి"సంగీతజీవితం"లో **"స్వర్ణోత్సవం"** (50 సంవత్సరాలు) పూర్తి చేసుకొన్న సందర్భముగా 'గానకళ' వారికి అభినందనలు తెలుపుతున్నది.

॥సం॥

# హైదరాబాదు నగరంలో తూము నరసింహదాసు జయంతి

23.2.2020 న తూము నరసింహదాసు జయంతిని పురస్కరించుకుని హైదరాబాద్ నగరంలోని వాగ్దేవి కల్చరల్ అసోసియేషన్, సరస్వతీ సంగీత నృత్య శిక్షణాలయం సమిష్టిగా కార్యక్రమం ఇటీవల ఏర్పాటు చేశాయి. ప్రముఖ వాగ్గేయకారుడు తూము నరసింహదాసు (వాస్తవానికి తూము లక్ష్మీనరసింహదాసు) రచనలపై ఈ కార్యక్రమం హైదరాబాదులోని పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం యొక్క ప్రాంగణంలో ఏర్పాటు చేశారు. చాలా సంవత్సరాల క్రితం వరకు, దాసుగారి జయంతి వార్షిక కార్యక్రమం కొన్ని పరిమితులలో మాత్రమే జరుగుతూ ఉండేది. ఇప్పటి నుండి ప్రతి సంవత్సరం సంగీత విద్యాలయాలన్నీ సంయుక్తంగా నిర్వహించడానికి సంకల్పించడం ముదావహం.

కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి సంగీత పాఠశాలకు ఒక్కొక్కటి రెండు కీర్తనలను ప్రదర్శించడానికి కేటాయించబడ్డాయి. (ఎక్కువగా విద్యార్థులకే ఇవ్వబడ్డాయి). సంగీత పరిశోధకురాలు, గాయని శ్రీమతి వై రామప్రభ ఈ కార్యక్రమానికి సాధ్యమైనంత చక్కటి ప్రారంభాన్ని ఇచ్చారు. తూము నరసింహదాసు వ్యక్తిగా మరియు తన సాహిత్య రచనల ద్వారా ఆయన ప్రతిభ ఎలా ప్రతిబింబిస్తుందో వివరిస్తూ శ్రీరామునితో కవి చేసిన సంభాషణల గురించి ఆమె ప్రత్యేకంగా ప్రస్తావించి తరువాత కీర్తనలలో ఆయా సందర్భాలను పాడి వినిపించారు. భద్రాచలం ఆలయంలో ప్రతిరోజూ దేవత నిద్రపోయే ముందు జరిగే 'పంచ చామరసేవ' ఆయన ప్రారంభించినదేనని శ్రీరంగంలో ఒక ఆలయంలో ఇదే విధమైన సేవను చూసిన తరువాత ఈ ఆలోచన చేశారని పేర్కొంటూ, శ్రీమతి రమాప్రభ నరసింహదాసు కంజీర వాద్యంలో నేర్పు, కొత్త తాళం (జుల్వా)ను కనిపెట్టిన ఘనత, కొండమలహరి వంటి కొత్త రాగములను సృష్టించిన అంశాలను ప్రస్థావించారు. కీర్తనలలో ఒక చోటగల దంత ధావనం (ఒకరి దంతాలను శుభ్రపరచడం), అక్కడ రాముని 'దంతరక్షక'గా వర్ణించడం గురించీ కూడా వివరించారు. శ్రీరాముని వివిధ పేర్లతో మేల్కొలిపే కీర్తన అయిన 'మేలుకో సుగుణాలవాల'ను సరస్వతి సంగీత నృత్య శిక్షణాలయం విద్యార్థులు గానం చేయడంతో ప్రదర్శనలు ప్రారంభమయ్యాయి. వర్ధమాన గాయకులు పాడిన 'నీ మోము' అనే వినూత్నంగా రచన చేయబడిన మరొక కీర్తనలో, కవి సర్వశక్తిమంతుడి ముఖాన్ని చూడడం ద్వారా తాను ఎలా ధనవంతుడవుతాడో వర్ణిస్తారు. కీర్తనలోని ఆహ్లాదకతకు చాలా సంవత్సరాలుగా ప్రామాణికంగా వాడుతున్న వాటి ట్యూన్లే ముఖ్యకారణంగా అనిపిస్తుంది. దుర్గాభాయ్ దేశ్‌ముఖ్ కళాశాల విద్యార్థులు మొదలుకొని స్వరసాహిత్య గానకుటీర్, వాగేశ్వరి మ్యూజిక్ స్కూల్, సీతారామ మ్యూజిక్ సర్కిల్, సమ్మోహన స్కూల్ ఫర్ వోకల్ మ్యూజిక్ మరియు కీర్తన ఇనిస్టిట్యూట్ ఆఫ్ మ్యూజిక్ విద్యార్థుల వరకు ప్రేక్షకులకు దాసుగారి తత్త్వాలు, భక్తిపాటలు మరియు దేవుని నిద్రపుచ్చే లాలి పాటలవంటి రచనలద్వారా వీనులవిందు కావించారు. 'చిన్మయుని పదాంబుజములు'', 'అపరాధినపరాధిని', నిద్దుర పుచ్చరే' కీర్తనలు ఎంతో ఊహాత్మకంగా రచించబడినవి. కమలారమణి స్వరపరిచిన జయ మంగళం (మంగళహారతి) ఒక అదనపు ఆకర్షణగా నిలిచింది.

ఈ కార్యక్రమంలో స్వరకర్త మరియు గాయకుడు శ్రీనేమాని పార్థసారథి మాట్లాడుతూ తనకు తూము నరసింహదాసు యొక్క వారసులు -శ్రీమతి కృష్ణవేణి దాసు గారి రచనలను తనకు పరిచయం చేసిన ఒక ఉదాహరణను గుర్తుచేసుకున్నారు. తాను స్వరకర్తగా ఉన్న ఒక సంగీత ప్రాజెక్ట్‌కు అనుభవజ్ఞుడైన నేపథ్యగాయకుడు శ్రీ ఎస్ పి బాలసుబ్రహ్మణ్యం కవి యొక్క 62 కీర్తనల శ్రేణికి వ్యాఖ్యానం ఇచ్చారన్న విషయం వేదికపై ప్రకటించారు.

మరొక గాయని ప్రతిమాశశిధర్, అన్నమయ్య మరియు రామదాసు కీర్తనలవలె తూము నరసింహదాసు యొక్క కీర్తనలకు కూడా ప్రామాణిక స్వరలిపి (నొటేషన్) యొక్క అవసరాన్ని వక్కాణించారు. ప్రేక్షకులలో ఆసక్తిని రేకెత్తిస్తూ ఎంతో శ్రమకోర్చి సంచాలకత్వం నిర్వహించిన శిరీషతో పాటు తబలామరియు కీబోర్డ్ వాయిద్యకారులు విజయకుమార్ ఆచార్య మరియు ఓగిరాల గురుప్రసాద్ గారలతో కార్యక్రమానికి బలమైన సంగీత పునాది లభించింది.